

తహసీల్దార్ల బదిలీలు

- ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన బదిలీలు
- తక్షణమే రిలీవింగ్ చేయాలని కలెక్టర్లకు సీసీఎల్ఏ ఆదేశం
- బదిలీపై వచ్చేవారిని విధుల్లోకి చేర్చుకుని పోస్టింగ్‌లు కల్పించాలి

గుంటూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రస్తుతం పని చేస్తున్న జిల్లాలో మూడేళ్లుగా కొనసాగుతున్న తహసీల్దార్లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం బదిలీ చేసింది. అలానే మాతృ జిల్లాకు చెందిన వారిని కూడా వేరే జిల్లాలో నియమించింది. ఉద్యోగ విరమణకు మరికొన్ని నెలలు మాత్రమే ఉన్న వారిని మాత్రం నిబంధనల మేరకు జిల్లాలోనే కొనసాగిస్తూ సీసీఎల్ఏ ఇన్‌చార్జి అధికారి ఏఎండీ ఇంతియాజ్ ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ఈ బదిలీలు జోన్-3 పరిధిలో జరిగాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా తహసీల్దార్లను ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు, ఆ జిల్లాల తహసీల్దార్లను గుంటూరుకు బదిలీ చేశారు. ఆ విధంగా తహసీల్దార్ స్థాయి అధికారులు ఎల్ జానకిదేవి (కలెక్టరేట్), వీ కోటేశ్వరరావు(వెల్దుర్తి), జీ కేశవనారాయణ(కర్లపాలెం) ప్రస్తుత స్థానాలను నిలుపుకున్నారు. తహసీల్దార్లు పీ నగేష్(గుంటూరు తూర్పు), పీ రత్నం(పెదకాకాని), బొప్పరాజు వెంకటేశ్వర్లు(భూ సంస్కరణలు), ఎండీ అక్షవున్నిసా బేగం(రాజుపాలెం), డీ కవిత (బాపట్ల), ఎం ప్రమీల(నగరం) బాధ్యతలు చేపట్టి మూడేళ్ల లోపే కావడం వలన వీరిని అలానే కొనసాగించాల్సిందిగా ఆదేశాలు వెలువడ్డాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు తక్షణమే బదిలీ చేసిన తహసీల్దార్లను రిలీవింగ్ చేసి ట్రాన్స్‌ఫర్‌పై వచ్చేవారిని విధుల్లోకి చేర్చుకుని మండలాలు కేటాయించాల్సిందిగా సీసీఎల్ఏ ఆదేశించింది.

పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ జిల్లా
ఫణీంద్రబాబు	తాడికొండ	బాపట్ల
శ్రీకాంత్	పొన్నూరు	ప్రకాశం
జీ సిద్ధార్థ	ప్రత్తిపాడు	ప్రకాశం
కే సాంబశివరావు	గుంటూరు పశ్చిమ	తిరుపతి
మెహబూబ్ సుభాని	పెదనందిపాడు	బాపట్ల
కే మల్లేశ్వరి	దుగ్గిరాల	బాపట్ల
జీ నాంచారయ్య	కొల్లిపర	తిరుపతి
డీ పద్మనాభుడు	ఫిరంగిపురం	ప్రకాశం
కే రవిబాబు	తెనాలి	నెల్లూరు
కే నాసరయ్య	వట్టిచెరుకూరు	బాపట్ల
కే శ్రీనివాసశర్మ	మేడికొండూరు	తిరుపతి
కే కల్యాణి	తుళ్లూరు	తిరుపతి
జే ప్రసాదరావు	కాకుమాను	ప్రకాశం
ఎం నాగిరెడ్డి	తాడేపల్లి	ప్రకాశం
కే చక్రవర్తి	పిడుగురాళ	ప్రకాశం
జీ కరుణకుమార్	దాచేపల్లి	తిరుపతి
ఎం డానియేల్	గురుజాల	ప్రకాశం
జీ రమేష్‌కుమార్	దుర్గి	ప్రకాశం
షేక్ మహ్మద్ హుస్సేన్	మాచర్ల	ప్రకాశం
బీవీఆర్‌సీహెచ్ ప్రసాద్	మాచవరం	తిరుపతి
కే పుల్లారావు	రెంటచింతల	తిరుపతి
జీ శ్రీనివాస్	కారంపూడి	తిరుపతి
ఎన్ దుర్గేశ్వరరావు	బెల్లంకొండ	నెల్లూరు
ఎస్ సురేష్	సత్తెనపల్లి	ప్రకాశం
జీ విజయశ్రీ	అమరావతి	ప్రకాశం
ఎం క్షమారాణి	పెదకూరపాడు	నెల్లూరు
ఎం భవానీశంకర్	ముప్పాళ్ల	ప్రకాశం
పీ సునీత	రొంపిచర్ల	నెల్లూరు,
కే నగేష్	ఈపూరు	నెల్లూరు
జీ సుజాత	చిలకలూరిపేట	ప్రకాశం
ఏవీ రమణ	నాదెండ్ల	నెల్లూరు
నాగమల్లేవ్వరరావు	యడ్లపాడు	నెల్లూరు
జే మధుబాబు	నూజెండ్ల	ప్రకాశం
బీ కిరణ్‌కుమార్	వినుకొండ	ప్రకాశం
సీహెచ్ రమాదేవి	అచ్చంపేట	నెల్లూరు
ఏవీ సుధాకర్	బొల్లాపల్లి	ప్రకాశం
టీ మస్తాన్ డీఏవో,	సత్తెనపల్లి	ప్రకాశం
ఆర్ యశోధ	పల్నాడు కలెక్టరేట్	ప్రకాశం
కే సుజాత	బాపట్ల కలెక్టరేట్	ప్రకాశం
పీ మెహర్‌కుమార్	అమర్తలూరు	బాపట్ల
డీ వెంకటేశ్వరరావు	భట్టిప్రోలు	బాపట్ల
బీ వెంకటేశ్వర్లు	చెరుకుపల్లి	నెల్లూరు
ఏ శ్రీనివాసరావు	కొల్లూరు	బాపట్ల
డీ మల్లికార్జునరావు	రేపల్లె	ప్రకాశం
కే రవికుమార్	చుండూరు	నెల్లూరు
డీ నాగరాజారావు	వేమూరు	తిరుపతి
సుశీల	కొరిశపాడు	నెల్లూరు
పీ సురేష్‌బాబు	మార్టూరు	నెల్లూరు
టీ రవి	ప్రకాశం	పల్నాడు
నారాయణరెడ్డి	ప్రకాశం	బాపట్ల
ఎస్ వెంకటేశ్వర్లు	ప్రకాశం	పల్నాడు
కేఎస్ఆర్ కృష్ణారావు	డీఏవో, ఒంగోలు	పల్నాడు
బీ జయవర్ధన్	కనిగిరి	పల్నాడు
పీ మధుసూదనరావు	చీమకుర్తి	గుంటూరు
ఎస్ ఉషారాణి	జరుగుమల్లి	పల్నాడు
పీ సింగారావు	కొండెపి	పల్నాడు
బీవీ రమణారావు	కొత్తపట్నం	పల్నాడు
ఎండీ నయీంఅహ్మద్	ముండ్లమూరు	పల్నాడు

పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ జిల్లా
జీ రజనికుమారి	మద్దిపాడు	పల్నాడు
సీహెచ్ ఉష	సింగరాయకొండ	పల్నాడు
కే సంజీవరావు	టంగుటూరు	నెల్లూరు
కే వెంకటేశ్వరరావు	దర్శిని	గుంటూరు
ఎం సువర్ణ	దొనకొండ	పల్నాడు
వీ పుల్లారావు	హెచ్‌ఎంపాడు	బాపట్ల
ఎల్ లక్ష్మీనారాయణ	కనిగిరి	పల్నాడు
ఎం జ్వాల నరసింహం	కురిచేడు	పల్నాడు
ఎం హరిబాబు	మర్రిపూడి	పల్నాడు
కే ప్రవీణ్‌కుమార్	పీసీపల్లి	పల్నాడు
అశోక్‌కుమార్‌రెడ్డి	పొదిలి	పల్నాడు
ఎం శ్రావణ్‌కుమార్	పొన్నలూరు	బాపట్ల
ఎన్ వాసు	వెలిగొండ	నెల్లూరు
డీవీబీ వరకుమార్	బెస్తవారిపేట	పల్నాడు
పీ శైలేంద్రకఉమార్	కంభం	నెల్లూరు
డీ సీతారామయ్య	గిద్దలూరు	బాపట్ల
జీ రమాదేవి	కొమరోలు	నెల్లూరు
డీ మంజునాథరెడ్డి	మార్కాపురం	పల్నాడు
వీ కిరణ్	త్రిపురాంతకం	బాపట్ల
కే రవీంద్రరెడ్డి	యర్రగొండపాలెం	గుంటూరు
జీ దిలీప్‌కుమార్	రాచర్ల	పల్నాడు
జే ప్రభాకరరావు	చీరాల	పల్నాడు
ఎస్ వెంకటరత్నం	కారంచేడు	నెల్లూరు
పీ బ్రహ్మయ్య	ఇంకొల్లు	పల్నాడు
పీ పార్వతి	చినగంజాం	గుంటూరు
కే రవిబాబు	బల్లికురవ	గుంటూరు
ఆర్ బ్రహ్మయ్య	ఉలవపాడు	బాపట్ల
టీ శ్రీనివాసులు	కందుకూరు డీఏవో	గుంటూరు
షేక్ మహ్మద్ హుస్సేన్	కావలి డీఏవో	పల్నాడు
ఎస్ రామ్మోహన్‌రావు	దుత్తలూరు	పల్నాడు
కే నెహ్రూబాబు	నిజాంపట్నం	నెల్లూరు
కే చంద్రశేఖర్	అల్లూరు	పల్నాడు
డీ శ్రీరామకృష్ణ	కలిగిరి	పల్నాడు
వెంకటరమణరావు	జలదంకి	పల్నాడు
వై నాగరాజు	సంగం	బాపట్ల
పీ లక్ష్మీనరసింహం	అనుమసముద్రంపేట	పల్నాడు
చొప్పా రవీంద్రబాబు	వింజమూరు	బాపట్ల
ఎస్ శ్రీనివాసులురెడ్డి	ఉదయగిరి	గుంటూరు
ఏ నిర్మలానందబాబా	నెల్లూరు అర్బన్	బాపట్ల
సీహెచ్ సుబ్బయ్య	ఇందుకూరుపేట	బాపట్ల
ఈ రమాదేవి	కొడవలూరు	గుంటూరు
వీ సుధీర్	బుచ్చిరెడ్డిపాలెం	గుంటూరు
ఎన్ శ్రీనివాసులు	సైదాపురం	గుంటూరు
ఐ మునిలక్ష్మి	చిల్లకూరు	బాపట్ల
ఎన్ మస్తానయ్య	చిట్టమూరు	గుంటూరు
కే జయజయరావు	తడ	గుంటూరు
కే రాజ్యలక్ష్మి	నెల్లూరు	గుంటూరు
సూర్యనారాయణసింగ్	గిద్దలూరు	గుంటూరు
షేక్ షఫీమాలిక్	నెల్లూరు ఏవో	గుంటూరు
టీ విజయకుమార్	నెల్లూరు కలెక్టరేట్	గుంటూరు
జీ రాఘవేంద్రరావు	నెల్లూరు కలెక్టరేట్	గుంటూరు
పీ శాంతకుమారి	నెల్లూరు కలెక్టరేట్	గుంటూరు
పీ శ్యామలమ్మ	నెల్లూరు కలెక్టరేట్	బాపట్ల
కే స్ఫూర్తి	నెల్లూరు కలెక్టరేట్	బాపట్ల
పీ విజయకుమార్	నెల్లూరు	బాపట్ల
ఎం సుభద్ర డీఏవో,	ఆత్మకూరు	బాపట్ల
పీ అనూరాధ	ఎల్ఏ కేఆర్ఎల్‌పీఎస్	పల్నాడు
పీ గీతావాణి	డీఏవో సూళ్లూరుపేట	పల్నాడు



వంటోళ్లే వార్డెన్లు

వంట పని చేసే వారే వార్డెన్లు.. కొన్నేళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగులే దిక్కు.. ఇష్టారీతిన నియామకాలు.. బదిలీలు.. బిల్లుల డ్రా.. ఒక పద్ధతి లేకుండా గిరిజన వసతిగృహాల్లో పరిస్థితి ఇష్టారాజ్యంగా ఉంది. తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ చదువుకుంటున్న గిరిజన విద్యార్థుల సంక్షేమంపై దృష్టి సారించాల్సిన గిరిజన సంక్షేమ శాఖ అదేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. అందినకాడికి దోచుకునే కేంద్రాలుగా గిరిజన హాస్టళ్లను అధికారులు చూస్తోన్నారన్న విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. రెగ్యులర్ నియామకాలు జరపకుండా ఖాళీలు చూపిస్తే ఉద్యోగులు వస్తారని కాంట్రాక్టు ఉద్యోగులతో పలు హాస్టళ్లను నడుపుతుండటంపై కూడా పలు ఆరోపణలున్నాయి. ఏకంగా ఏసీబీ అధికారులు దాడులు చేసి అవినీతి, అక్రమాలను గుర్తించినా సంబంధిత అధికారులపై చర్యలు లేవంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

- గిరిజన హాస్టళ్లలో ఇష్టారాజ్యం
- అక్రమ నియామకాలు.. అడ్డదిడ్డంగా బదిలీలు
- ఖాళీలు చూపకుండా కాంట్రాక్టు ఉద్యోగులతో సరి
- లేని విద్యార్థులను ఉన్నట్లు చూపించి బిల్లులు డ్రా
- ఏసీబీ దాడులు జరిగినా చర్యలు శూన్యం

గుంటూరు సిటీ, జనవరి 31:

నేను గుంటూరు హాస్టల్లో లేను. అయినా అక్కడ ఉంటున్నట్లు రికార్డుల్లో చూపి డబ్బులు డ్రా చేస్తున్నారు.
- ముడవత్ హనుమానాయక్, బాణవత్ శంకర్‌నాయక్

తెనాలిలోని గిరిజన వసతి గృహానికి మా దుకాణం నుంచి సరుకులు పంపలేదు. నేను ఎలాంటి సరుకులను ఆ హాస్టల్‌కి విక్రయించలేదు.
- గుంటూరు కలెక్టర్‌కి బెల్లంకొండలోని ఓ దుకాణ యజమాని నివేదన

ఇలాంటి వెలుగుచూసిన ఎన్నో అక్రమాలు, అవినీతి చర్యలతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ గోల్డ్‌మెడల్ సాధించింది. అడిగినంత ముట్టజెబితే చాలు వంట మాస్టర్లు, కమాటీలు కూడా వార్డెన్లు అవుతున్నారు. అడిగే వారు లేరన్నట్లు చెలరేగి పోతున్న కొందరు అధికారులు ఎవరి అనుమతి లేకుండానే ఉద్యోగాలు (అవుట్‌సోర్సింగ్) ఇచ్చేస్తున్నారు. ఉద్యోగుల బదిలీల్లో నిబంధనలకు పూర్తిగా నీళ్లొదిలి అక్రమాలకు తెరలేపారు. ఎప్పుడో చదువుకుని వెళ్లిపోయిన విద్యార్థుల పేర్లు ఇప్పటికీ అటెండెన్స్ రిజిస్టర్‌లో చూపించి లక్షల రూపాయలు నిధులు డ్రా చేస్తున్నా పట్టించుకునే నాథుడు లేడు. ఇటువంటి ఉద్యోగులను చివరకు ఏసీబీ పట్టుకుని కేస్ రిజిస్టర్ చేసిన తర్వాత కూడా వారిపై ఏవిధమైన చర్యలు చెప్పట్టకపోవటం గమనార్హం. వాస్తవానికి వార్డెన్ ఉద్యోగం కోసం కొన్ని అర్హతలు నిర్ణయించారు. గిరిజన సంక్షేమ శాఖలో అవేవీ లేకుండానే కొందరు కేర్‌టేకర్ పేరుతో వార్డెన్లుగా చెలామణి అవుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నాగార్జున సాగర్, బాపట్ల, నరసరావుపేట, వినుకొండ తదితర ప్రాంతాల్లోని గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాల్లో కేర్ టేకర్లు ఉన్నారు. వారి పర్య వేక్షణలోనే ఆ వసతి గృహాలు నడుస్తున్నాయి. వీరంతా గతంలో ఆయా ప్రాంతాల్లో కమాటీలు, వాచ్‌మన్లు, వంటవారిగా పనిచేసిన వాళ్లే. కొంత భాగం వారికి ఉద్యోగోన్నతులు ఇవ్వాల్సి ఉన్నా తగిన అర్హతలు కూడా ఉండాలి. అయితే తగిన అర్హతలు లేకుండానే అడ్డదారిలో కొందరికి ఉద్యోగోన్నతలు ఇచ్చి, వసతి గృహాలు అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. రెగ్యులర్ ఖాళీలు చూపిస్తే ప్రభుత్వం నియామకాలు చేపట్టిన పుడు కొత్త వారు వచ్చే అవకాశం ఉంది. ఆ పని చేయకపోవడంతో చిలకలూరిపేట, పిడుగురాళ్ల, ఈపూరు తదితర ప్రాంతాల్లో దశాబ్దకాలంగా కాంట్రాక్టు ఉద్యోగులే వార్డెన్లుగా ఉంటున్నారు. వీటి వెనుక ఉన్నతాధికారుల లాభాపేక్ష ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి సంవత్సరం రెన్యూవల్ పేరుతో ఒక్కొక్కరు రూ.లక్ష వరకు ముట్టచెపుతు న్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి బదిలీలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన గుంటూరులో జరగాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా నరసరావుపేటలో జరపడంపై సీబీడీకి ఫిర్యాదులు వెళ్లాయి. అక్కడ చక్రం తిప్పిన ఓ అధికారి కొందరు ఉద్యోగులను వారు కోరుకున్న చోటకి బదిలీ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కొందరు ఉద్యోగులు జీతాలు ఒక చోట తీసుకుని, ఉద్యోగం మరొక చోట చేస్తుండటం వివాదాస్పదమైంది. గిరిజన సంక్షేమ శాఖలో కొన్ని ఉద్యోగాలు భర్తీ ప్రక్రియ వివాదాస్పదమైంది. సాధారణంగా ఉద్యోగాల భర్తీకి ఉమ్మడి జిల్లా కలెక్టర్ అనుమతి ఇవ్వాలి. ఉమ్మడి జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండానే పల్నాడులో ఇద్దర్ని ఉపాధ్యాయు లుగా, ఇద్దర్ని వంటవారిగా నియమించారు. ఇవన్నీ అక్కడి గిరిజన సంక్షేమశాఖాధికారి ఆధ్వర్యంలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గుంటూరులోని గిరిజన హాస్టల్లో తాను లేనప్పటికీ ఉంటున్నట్లు రికార్డుల్లో చూపించి డబ్బులు డ్రా చేస్తున్నారని ముడవత్ హనుమానాయక్ అనే డిగ్రీ విద్యార్థి ఈ నెల 11న జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. బాణవత్ శంకర్ నాయక్ అనే మరో విద్యార్థి కూడా ఇదేవిధంగా ఫిర్యాదు చేశాడు. గుంటూరులోని గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహంపై ఏసీబీ అధికారులు 2023 జూలై 7న దాడులు నిర్వహించారు. అక్కడ విద్యార్థులు లేకుండానే ఉన్న ట్లు రికార్డుల్లో చూపించి లక్షల రూపాయల నిధులు డ్రా చేసినట్లు గుర్తించారు. అయినా వార్డెన్‌పై కేసు కూడా నమోదు చేశారు. ఇదే విషయాన్ని గిరిజన సంక్షేమ శాఖ కూడా నిర్ధారించింది. అయితే ఓ వైసీపీ నేత చెప్పాడని సదరు వార్డెన్‌పై ఇంతవరకు ఏవిధమైన చర్యలు తీసుకోలేదు. ఇదే అధికారి సత్తెనపల్లి, తెనాలి వార్డెన్‌గా పని చేసిన సమయంలో కూడా తాను లేని కాలానికి నిధులు డ్రా చేశారన్న అభియోగాలు ఉన్నాయి. తెనాలి వసతి గృహానికి బెల్లంకొండ నుంచి సరుకులు తీసుకువెళ్లినట్లు తప్పుడు బిల్లులు చూపించి నిధులు డ్రా చేశారన్న ఆరోపణలున్నాయి. సదరు దుకాణ యజమాని తాను తెనాలి గిరిజన హాస్టల్‌కి ఏవిధమైన సరుకులు అమ్మలేదని రాతపూర్వకంగా అధికారులకు తెలిపారు. తాజాగా ఇదే విషయాన్ని గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి దృష్టికి గిరిజన నేతలు తీసుకువెళ్లారు. సదరు వార్డెన్‌ను సస్పెండ్ చెయ్యాలని కలెక్టర్ ఆదేశించినా అవేమి జరగలేదు.

> గుంటూరులోని గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహంలో విద్యార్థులు లేకుండానే ఉన్నారని చూపుతున్నారు. ఆయా విద్యార్థుల పేరుతో బిల్లులు డ్రా చేశారు. వార్డెన్‌పై కేసు కూడా నమోదు చేసి చర్యలు తీసు కోవాలి.
> - ఏసీబీ అధికారులు



ఎవరీ.. పెమ్మసాని?

- గుంటూరు ఎంపీ సీటు ఆయనకేనని ప్రచారం
- ఆయన ఎవరంటూ టీడీపీ కార్యకర్తలు విస్మయం
- గతంలోనూ వచ్చి.. సీటు లేదనగానే వెళ్లిపోయిన వైనం



గుంటూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఎన్ఆర్ఐ పెమ్మసాని చంద్రశేఖర్.. గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఖరారు.. అన్న ప్రచారంతో ఎవరీ పెమ్మసాని అంటూ వాకబు అటు నాయకులు.. ఇటు కార్యకర్తలు ఆరా తీస్తున్నారు. రెండు రోజులు క్రితం అమెరికా నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న పెమ్మసాని గుంటూరు ఎంపీ సీటు తనకే ఖరారైందని సన్నిహితులకు చెప్పినట్లు సమాచారం. తెనాలి ప్రాంతంలోని బుర్రిపాలెం పెమ్మసాని స్వగ్రామం. అయితే ప్రస్తుతం ఆ గ్రామంతో ఆయనకు అంతగా దగ్గర సంబంధాలు లేవని సమాచారం. ఆచార్య ఎన్‌జీ రంగా వంటి హేమాహేమీలు ప్రాతినిధ్యం వహించిన గుంటూరు లోక్‌సభ స్థానంపై ఇప్పుడు పలువురు ఆశలు పెట్టుకుని సీటు కోసం పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో పెమ్మసాని పేరు ఖరారైందనే ప్రచారంతో కార్యకర్తలు విస్మయం చెందుతున్నారు.

2014 ఎన్నికల సమయంలోనూ..

2014 ఎన్నికల సమయంలో కూడా పెమ్మసాని హఠాత్తుగా అమెరికా నుంచి నరసరావుపేటలో అడుగు పెట్టి సీటు తనదేనని ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఆ ప్రాంత ప్రజలకు కూడా అప్పటి వరకు ఆయన ఎవరో తెలియదు. ఎవరా ఇతను అని వాకబు చేసుకునే లోగానే ఆ సీటు రాయపాటి సాంబ శివరావుకు ఖరారు కావడంతో పెమ్మసాని అమెరికా వెళ్లిపోయారు. 2019 ఎన్నికల సమయంలో కూడా పెమ్మసాని పత్తా లేరు. ఆ సమయంలో ఎన్నికల నాటికి టీడీపీ వ్యతిరేక వాతావరణం ఉందని ముందస్తుగానే గమనించడంతో టిక్కెట్ కోసం ప్రయత్నించిన దాఖలాలు లేవు. ఇప్పుడు జయదేవ్ నిష్క్రమణతో గుంటూరు సీటు బంపర్ ఆఫర్‌గా భావించి పై స్థాయిలో అమెరికా నుంచే ప్రయత్నాలు చేసి సీటు తనకే ఇస్తారనే ఆశతో తిరిగి రాష్ట్రంలో అడుగుపెట్టారు. సీఎం జగన్ హయాంలో టీడీపీకి చెందిన సీనియర్ నేతలకు మొదలు, సామాన్య కార్యకర్తలు సైతం ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. కష్టకాలంలో పార్టీ కోసం ఎంతో మంది నిస్వార్థంగా స్థానికంగా ఉండి అండగా ఉండటమే కాకుండా కోట్లాది రూపాయలు ఖర్చు చేసుకున్నారు. అలా ఇక్కడే ఉండి పనిచేసిన వారిలో ఎన్ఆర్ఐలు కూడా ఉన్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న జయ దేవ్ పార్లమెంటు సమావేశాల్లో క్రియా శీలక పాత్ర వహించినప్పటికీ స్థానికంగా అండగా నిలవలేకపోయా రనే భావన ఉంది. అటు వంటిది ఇప్పుడు కూడా గెలిచినా, ఓడినా అందు బాటులో ఉండే పరిస్థితి లేని వారికి సీటు ఇవ్వటం తగదనే వాదన వినిపిస్తున్నారు.

ఎంపీ అభ్యర్థిగా.. అనీల్‌కుమార్

- పేరు ఖరారు చేసిన వైసీపీ అధిష్ఠానం



నరసరావుపేట, జనవరి 31: నరసరావుపేట పార్లమెంట్ వైసీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనీల్ కుమార్ యాదవ్‌ను అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు ఆయన పేరును బుధవారం ప్రకటించింది. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలకు తిరిగి నరసరావుపేట టిక్కెట్ ఇచ్చేందుకు అధిష్ఠానం నిరాకరించడంతో ఆయన పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎన్నికల బరిలోకి దింగేందుకు అనీల్ కుమార్ రంగం సిద్ధం చేసుకుంటున్నారు. నరస రావుపేటలోని పల్నాడు రోడ్డులోని వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు సంబంధించిన స్థలంలో ఆయన పార్టీ జిల్లా కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. నివాసం కోసం కూడా పరిశీలిస్తున్నట్లు నేతలు చెబుతున్నారు. బీసీ కార్డు ప్రయోగించేందుకే అనీల్‌ను పోటీలో దింపుతున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

నెల్లూరు జిల్లా నుంచి మరో నేత

నరసరావుపేట పార్లమెంట్‌కు నెల్లూరు జిల్లా నుంచి అనీల్‌కుమార్ బరిలో దిగుతున్నారు. గతంలో కూడా నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు నేతలు కాంగ్రెస్ పార్టీ నుంచి నరసరావుపేటలో పోటీ చేసి విజయం సాధించారు. 1999లో జరిగిన ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్థన్‌రెడ్డి, 2004లో మేకపాటి రాజమోహనరెడ్డి కాంగ్రెస్ నుంచి పోటీ చేశారు. నెల్లూరు జిల్లాకు చెందిన మరో నేత ఎమ్మెల్యే అనీల్‌కుమార్ నరసరావుపేట నుంచి పోటీ చేస్తుండటం గమనార్హం.



రోడ్డు ప్రమాదం.. గంజాయి గుట్టురట్టు

- సీలేరు నుంచి హైదరాబాద్‌కు బైకులపై తరలించే యత్నం
- తిమ్మాపురం వద్ద అదుపుతప్పి, పడిపోయిన యువకులు
- గంజాయి ప్యాకెట్లను గుర్తించి పోలీసులకు స్థానికుల సమాచారం
- భారీగా గంజాయి స్వాధీనం.. పోలీసుల అదుపులో ఇద్దరు యువకులు

తిమ్మాపురం(యడ్లపాడు), జనవరి 31: గంజాయి రవాణా కొత్త పుంతలు తొక్కుతోంది. గతంలో కార్లు లేదా భారీ వాహనాల్లో ఏదో ఓ మూలన దాచి తరలించేవారు. పోలీసులు, సెబ్ అధికారుల తనిఖీలు అధికం కావడంతో అక్రమార్కులు కొత్త పంథాను ఎంచుకున్నారు. ద్విచక్రవాహనాలపై కిలోల కొద్దీ గంజాయిని అనుకున్న చోటికి అనుకున్న ప్రాంతానికి యథేచ్ఛగా తరలిస్తున్నారు. అందుకు ద్విచక్రవాహనాలను బాగా నడపగలిగిన 18 నుంచి 25 ఏళ్ల యువకులను వాడుకుంటున్నారు. యథేచ్ఛగా జరుగుతున్న గంజాయి రవాణా బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంతో వెలుగుచూసింది. ఇందుకు సంబంధించిన వివరాలు.. శ్రీకాకుళం జిల్లా సీలేరు నుంచి హైదరాబాద్‌కు రెండు ద్విచక్రవాహనాలపై శివ, శంకర్‌అనే యువకులు ట్రావెల్ బ్యాగులలో గంజాయిని తరలిస్తున్నారు. ఈ క్రమంలో తిమ్మాపురం ఎస్సీ కాలనీ సమీపంలోకి రాగానే ఓ వాహనం వీరి బైకులకు అడ్డంగా వచ్చింది. దీనితో ముందు వెళుతున్న యువకుడు సడన్ బ్రేకు వేయగా వెనుకగా వస్తున్న మరో యువకుడు ఆగిన బైక్‌ను ఢీ కొట్టాడు. దీంతో బైక్‌లు, గంజాయి ఉన్న బ్యాగులతోపాటు యువకులు ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. స్థానికులు యువకులను, బైక్‌లను లేపి బ్యాగులను ద్విచక్రవాహనాలపై పెడుతుండగా ఓ బ్యాగు నుంచి ఓ ప్యాకెట్ కింద పడింది. ప్యాకెట్‌ను పరిశీలించిన వారు దానిని గంజాయిగా గుర్తించి అక్కడే ఉన్న హైవే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఏడు బ్యాగుల్లోని గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు యువకుల్ని అదుపులోకి తీసుకున్నారు. చిలకలూరిపేట రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జి ఎస్ఐ బలరాంరెడ్డి అక్కడికి చేరుకుని రెండు కేజీల చొప్పున గంజాయిని ప్యాక్‌చేసిన 49 ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

మరో ఇద్దరు...

శ్రీకాకుళం నుంచి నలుగురు యువకులు గంజాయి బ్యాగులను తీసుకుని హైదరాబాద్‌కు బయలుదేరినట్లు పట్టుబడిన యువకులు పోలీసుల విచారణలో చెప్పినట్లు సమాచారం. జీపీఎస్ ద్వారా హైవే మీద ప్రయాణిస్తూ వచ్చిన యువకులు నలుగురు విజయవాడ వద్ద చీలిపోయినట్లు తెలుస్తోంది. ఒకరు విజయవాడ నుంచి నేరుగా హైదరాబాద్ వెళ్లగా పట్టుబడిన ఇద్దరు యువకులు చిలకలూరిపేట వైపు వచ్చి రోడ్డు ప్రమాదానికి గురైనట్లుగా తెలుస్తోంది. మరో యువకుడు వీరిని అనుసరించే వచ్చాడని అయితే అతడు ఎటు వెళ్ళిందీ తెలియరాలేదు.



గంజాయి తరలిస్తున్న యువకులు శివ, శంకర్

విశాఖ ఐఐఎంలో పీహెచ్‌డీ



విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎంవీ)- పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇది ఫుల్ టైం ప్రోగ్రామ్. జాతీయ పరీక్ష వ్యాలిడ్ స్కోర్ ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులకు ప్రవేశాలు కల్పిస్తారు. ఎంపికైన అభ్యర్థులు గరిష్ఠంగా అయిదేళ్లలో ప్రోగ్రామ్‌ను పూర్తిచేయాల్సి ఉంటుంది. ప్రోగ్రామ్‌లో భాగంగా కోర్సు వర్క్, థీసిస్ వర్క్ ఉంటాయి.

స్పెషలైజేషన్‌లు: డెసిషన్ సైన్సెస్, ఎకనామిక్స్ అండ్ సోషల్ సైన్సెస్, ఆంత్రప్రెన్యూర్‌షిప్, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, మేనేజ్‌మెంట్ కమ్యూనికేషన్, మార్కెటింగ్, ఆర్గనైజేషనల్ బిహేవియర్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ప్రొడక్షన్ అండ్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, స్ట్రాటజీ.

అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఏదేని మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. సీఏ/సీఎస్/ఐసీడబ్ల్యూఏఐ ఉత్తీర్ణులు, నాలుగేళ్ల లేదా ఎనిమిది సెమిస్టర్ల బ్యాచిలర్ డిగ్రీ పాసైనవారు కూడా అర్హులే. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలకు సన్నద్ధమౌతున్నవారూ అప్లయ్ చేసుకోవచ్చు. వీరు 2024 డిసెంబరు 31 నాటికి ఒరిజినల్ సర్టిఫికెట్‌లు, మార్కుల పత్రాలు సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. దరఖాస్తులో యూజీసీ జేఆర్‌ఎఫ్ నెట్/సీఎస్ఐఆర్ నెట్/జీమ్యాట్/జీఆర్ఈ/గేట్ వ్యాలిడ్ స్కోర్ లేదా క్యాట్ 2023 స్కోర్/క్యాట్ 2023 రిజిస్ట్రేషన్ నెంబర్ తప్పనిసరిగా సూచించాలి.

- ప్రొడక్షన్ అండ్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌కు డిగ్రీ, పీజీ స్థాయుల్లో సైన్స్/మేథమెటిక్స్/మేనేజ్‌మెంట్/ఇంజనీరింగ్ కోర్సులు చదివి ఉండాలి. స్ట్రాటజీ స్పెషలైజేషన్‌కు సంబంధిత విభాగంలో కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి.

ఆర్థిక సహకారం: మొదటి రెండేళ్లు నెలకు రూ.37,000; మూడో ఏడాది నుంచి నెలకు రూ.42,000 స్టయిపెండ్‌గా ఇస్తారు. యూజీసీ నిబంధనల ప్రకారం కంటింజెన్సీ గ్రాంట్, హెచ్ఆర్ఏ ఇస్తారు. ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ గ్రాంట్ కింద రూ.3,00,000; నేషనల్ కాన్ఫరెన్స్ గ్రాంట్ కింద రూ.60,000 చెల్లిస్తారు.

- అభ్యర్థులు ఏవేని రెండు స్పెషలైజేషన్‌లకు అప్లయ్ చేసుకోవచ్చు.
- **దరఖాస్తు ఫీజు:** రూ.500
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 21
- **కాల్ ఫర్ పర్సనల్ ఇంటర్వ్యూ:** ఏప్రిల్ 21న
- **పర్సనల్ ఇంటర్వ్యూలు:** మే 13 నుంచి 17 వరకు
- **అడ్మిషన్ ఆఫర్:** మే 28
- **ప్రోగ్రామ్ రిజిస్ట్రేషన్ తేదీ:** జూన్ 24
- **వెబ్‌సైట్:** www.iimv.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/NcZvwclలో చదవండి.

దిక్సూచి
DIKSUCHI

ఐఐటీ జోధ్‌పూర్‌లో పీజీ డిప్లొమా

జోధ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)- పీజీ డిప్లొమా ఇన్ డేటా ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. ఇందులో మూడు ట్రైమెస్టర్లు ఉంటాయి. ప్రోగ్రామ్ మొత్తానికి 35 అకడమిక్ క్రెడిట్స్ నిర్దేశించారు. రిటెన్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. ప్రోగ్రామ్‌లో భాగంగా లైవ్ ఆన్‌లైన్ సెషన్స్, ఇండస్ట్రీ నిపుణులతో మాస్టర్ క్లాసెస్, ఆన్‌లైన్ ల్యాబ్ సెషన్స్, ప్రాజెక్ట్ వర్క్‌లు, మినీ ప్రాజెక్ట్ వర్క్‌లు, క్యాంపస్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్‌లు, అసైన్‌మెంట్‌లు, ఎండ్ ఎగ్జామినేషన్స్ ఉంటాయి. ఈ ప్రోగ్రామ్ పూర్తిచేసిన అభ్యర్థులు ఆసక్తి మేరకు ఎంటెక్‌లో జాయిన్ కావచ్చు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి కనీసం 50 శాతం మార్కులతో బీటెక్ డిగ్రీ ఉత్తీర్ణులు; బీఎస్సీ/బీసీఏతోపాటు ఎమ్మెస్సీ/ఎంసీఏ పూర్తిచేసినవారు; ఏదేని మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. సంబంధిత విభాగంలో కనీసం ఏడాది అనుభవం తప్పనిసరి. పీజీ డిప్లొమా పూర్తిచేసిన తరవాత ఎంటెక్‌లో చేరాలనుకొనేవారికి డిగ్రీ/పీజీ స్థాయిలో ప్రథమ శ్రేణి మార్కులు ఉండాలి. బీఎస్సీ/ఎమ్మెస్సీ స్థాయిలో సైన్స్ సబ్జెక్టులు చదివి ఉండాలి.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 3
- **వెబ్‌సైట్:** iitj.ac.in

ఏపీ వైద్య కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు

ఖాళీలు 255

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్... ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల్లో రెగ్యులర్ ప్రాతిపదికన/లేటరల్ ఎంట్రీలో కింద పేర్కొన్న ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు: అసిస్టెంట్ ప్రొఫెసర్

అర్హత: సంబంధిత విభాగంలో మెడికల్ పీజీ(ఎండీ, ఎంఎస్, డీఎన్‌బీ, డీఎం) ఉత్తీర్ణులై ఉండాలి.

స్పెషాలిటీ: అనస్థీషియా, డెర్మటాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ఈఎన్‌టీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, న్యూక్లియర్ మెడిసిన్, ఓబీజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, సైకియాట్రీ, రేడియో డయాగ్నోసిస్, రేడియో థెరపీ, టీబీ అండ్ సీడీ, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్, ఆప్తల్మాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, పాథాలజీ, ఎన్‌పీఎం. **వయోపరిమితి:** 42 సంవత్సరాలు మించకూడదు

ఎంపిక: అకడమిక్ స్కోర్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు.

దరఖాస్తు రుసుము: రూ.1000. బీసీ, ఎస్సీ, ఈడబ్ల్యూఎస్, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ.500.

చివరి తేదీ: ఫిబ్రవరి 2 **వెబ్‌సైట్:** https://dme.ap.nic.in/

జాబ్ కార్నర్

ఐఐటీ తిరుపతిలో టీచింగ్ పోస్టులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి...టీచింగ్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

1. అసిస్టెంట్ ప్రొఫెసర్ గ్రేడ్-1
2. అసిస్టెంట్ ప్రొఫెసర్ గ్రేడ్-2(కాంట్రాక్ట్)
3. అసోసియేట్ ప్రొఫెసర్
4. ప్రొఫెసర్



విభాగాలు: కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, మెకానికల్ ఇంజనీరింగ్, మెటీరియల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, మేథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, ఫిజిక్స్

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు బోధన/పరిశోధన అనుభవం ఉండాలి.

గరిష్ఠ వయోపరిమితి: అసోసియేట్ ప్రొఫెసర్‌కు 45 ఏళ్లు; అసిస్టెంట్ ప్రొఫెసర్ గ్రేడ్-1కు 38 ఏళ్లు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గ్రేడ్-2కు 35 ఏళ్లు.

దరఖాస్తులకు చివరి తేదీ: ఫిబ్రవరి 29 **వెబ్‌సైట్:** https://iittp.ac.in/



ఈ సినిమా ట్రైలర్‌ని పదిసార్లు చూశా

అడివి శేష్

'ఈ వేదిక పై ఉన్న వాళ్లంతా ఏదో ఒక కల కని సాధించిన వాళ్లే. సుహాస్ గొప్పస్థాయికి వెళ్తాడని చెప్పగలను. ఇలాంటి టాలెంటెడ్ ఆర్టిస్టులు అరుదుగా ఉంటారు. ఈ సినిమా ట్రైలర్‌ను పదిసార్లు చూశా. అంత బాగా నచ్చింది. సినిమా పెద్ద హిట్ కావాలి' అని అడివి శేష్ ఆకాంక్షించారు. సుహాస్ హీరోగా నటించిన 'అంబాజీ పేట మ్యారేజి బ్యాండ్' చిత్రానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్మాత ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ 'నిర్మాతగా నేను మీ ముందు నిలబడడానికి ముగ్గురు వ్యక్తులు కారణం.. అల్లు అరవింద్, శిరీష్, బన్నీవాసు. దర్శకుడు దుష్యంత్ ఈ సినిమా కోసం రెండేళ్లు పనిచేశాడు. ఈ చిత్రం రిలీజ్ అయ్యాక అతని లైఫ్ మారిపోతుంది. అలాగే హీరో సుహాస్ మరో సినిమా జోలికి పోకుండా ఏడాది పాటు ఈ మూవీ మీదే ఫోకస్ చేశారు' అన్నారు. 'నేను గీతా ఆర్ట్స్‌లో నటిస్తున్నానంటే మా పేరెంట్స్ నమ్మలేదు. నాకు అవకాశం ఇచ్చిన బన్ని వాసుగారికి థాంక్స్. ఇప్పటి వరకూ నేను చేసిన సినిమాల్లో 'అంబాజీపేట మ్యారేజి బాండ్‌'లో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చానని చెప్పగలను. దీనికి దర్శకుడు దుష్యంత్ డిటెయిలింగ్ కారణం' అన్నారు సుహాస్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బన్నీ వాసు, ఎస్.కె.ఎన్, దర్శకుడు సాయి రాజేశ్ తదితరులు కూడా మాట్లాడారు.


శేఖర్ కమ్ములతో మూడో సినిమా!



అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకొనే అద్భుతమైన చిత్రాలను రూపొందించడంలో పేరొందిన దర్శకుడు శేఖర్ కమ్ముల. ప్రస్తుతం నాగార్జున, ధనుష్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా నిర్మాణంలో ఉండగానే శేఖర్ కమ్ములతోనే మరో చిత్రాన్ని నిర్మించనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ బుధవారం ప్రకటించింది. శ్రీ వెంకటేశ్వర సినిమాస్, అమిగోస్ క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించనున్నాయి. సోనాలి నారంగ్ ఈ చిత్రానికి సమర్పకురాలు.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్న ఈ చిత్రం లార్జర్ దాన్ లైఫ్‌గా ఉండబోతోందని నిర్మాతలు వెల్లడించారు. టాప్ క్లాస్ టెక్నీషియన్లతో, హై బడ్జెట్‌తో చిత్రాన్ని నిర్మిస్తామన్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ప్రస్తుతం నిర్మిస్తున్న చిత్రం పూర్తి కాగానే కొత్త సినిమా సెట్స్‌కు వెళుతుందని నిర్మాతలు వెల్లడించారు. ఇంతకుముందు నాగచైతన్య, సాయిపల్లవి, శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో 'లవ్ స్టోరీ' చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహనరావు నిర్మించిన సంగతి విదితమే.

దమ్ బిర్యానీలాంటి హ్యాపీ ఎండింగ్

యశ్ పూరి



'సినిమాలో అందమైన హ్యూమన్ ఎమోషన్ ఉంది. సినిమా కథకు అసలైన పాయింట్ అదే. శాపం అనేది చిన్న డ్రైవింగ్ ఫోర్స్ మాత్రమే. కథలో ప్రేక్షకులు కనెక్ట్ అయ్యేది ఎమోషన్‌కే. అన్ని దినుసులు ఉన్న దమ్ బిర్యానీ లాంటి సినిమా 'హ్యాపీ ఎండింగ్' అని చెప్పారు యశ్ పూరి. ఆయన హీరోగా నటించిన 'హ్యాపీ ఎండింగ్' చిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా యశ్ మీడియాతో మాట్లాడుతూ 'పురాణాల్లోని శాపాలు అనే కాన్సెప్ట్ తీసుకుని మా దర్శకుడు కౌశిక్ ఈ చిత్రకథ తయారు చేశారు. సినిమాలో అంతా ఫన్. వినోదభరితంగా సాగిపోతుంది. ముఖ్యంగా చివరి పదిహేను నిముషాలు మిస్ కావద్దు.' అన్నారు, మూడు వేల ఏళ్ల కిందటి కాన్సెప్ట్ తీసుకుని ఇప్పటి జనరేషన్ ఆడియన్స్‌కు నచ్చేలా చిత్రాన్ని తీసినట్లు యశ్ చెప్పారు. ' న్యూ హీరో యంగ్ ఆడియన్స్‌ను అట్రాక్ట్ చేయాలంటే కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండాలి. ఫ్రెండ్స్‌తో మీరు ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుంది. నేను నాలుగు సినిమాలు చేశాను. అన్నింటిలోనూ స్టోరీ ఫస్ట్ హీరో. నేను సెకండ్ హీరోని. ఈ చిత్రంలోనూ అంతే' అని తెలిపారు యశ్.

'ధీర' విజయవంతం కావాలి

దిల్ రాజు



'చదలవాడ బ్రదర్స్‌ను పాతికేళ్ల నుంచి చూస్తూనే ఉన్నా. అనూరాధ ప్రొడక్షన్స్ బేనరుపై ఎన్నో అద్భుత చిత్రాలు నిర్మించారు. ప్రారంభంలో నాకు వారితో పెద్దగా పరిచయం లేదు. 'దసరా' చిత్రాన్ని శ్రీనివాసరావు గారు కొన్నారని తెలిసిన తర్వాత ఆయన్ని కలిశాను. ఆ తర్వాత వ్యక్తిగతంగా ఎంతో దగ్గరయ్యాం. ఫిల్మ్ చాంబర్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా నేను గెలవడం కోసం ఆయన చాలా సాయం చేశారు. శ్రీనివాసరావుగారి అబ్బాయి లక్ష్ నటించిన 'ధీర' ట్రైలర్ బాగుంది. అతని కష్టానికి, యూనిట్ శ్రమకు తగిన ప్రతిఫలం రావాలి. ప్రేక్షకులు ఈ చిత్రాన్ని విజయవంతం చేయాలి' అని కోరారు దిల్ రాజు. మంగళవారం జరిగిన 'ధీర' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు. చిత్రం బిగ్ టికెట్‌ను దిల్ రాజు, గోపీచంద్ మలినేని, త్రినాథ రావు నక్కిన లాంచ్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత శ్రీనివాసరావు మాట్లాడుతూ 'మా అబ్బాయి లక్ష్ ను చూసి గర్విస్తుంటాను. 'ధీర' ఫిబ్రవరి 2న విడుదల కానుంది. మా బేనర్‌లో ఇప్పుడు పదహారు చిత్రాలు తయారవుతున్నాయి. ప్రతి నెలా ఒకటి చొప్పున విడుదల చేస్తాం.' అని చెప్పారు. 'ఈ సినిమాలో పాత్రకూ, రియల్ లైఫ్‌లోని నా క్యారెక్టర్‌కూ ఏ మాత్రం సంబంధం లేదు. పక్కనోడి గురించి పట్టించుకోకుండా తనకు నచ్చింది చేస్తుంటాడు. అలాంటి వాడికి ఓ మిషన్ అప్పగిస్తే, ఆ ప్రయాణంలో వచ్చే సమస్యల్ని 'ధీర'లో చూపిస్తున్నాం. మా నాన్నగారు లేకపోతే నేను లేను. ఆయన వన్ మ్యాన్ ఆర్మీ' అన్నారు లక్ష్. 'ధీర' చాలా యూనిక్ పాయింట్' అని దర్శకుడు విక్రాంత్ చెప్పారు. హీరో పాత్రకు కూడా గ్రే షేడ్స్ ఉంటాయనీ, ఎనభై శాతం చిత్రం నైట్ ఎఫెక్ట్‌లోనే ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు వై.వి.ఎస్.చౌదరి తదితరులు మాట్లాడారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/b4qhPnf లో చదవండి.

విద్యుత్ టారిఫ్‌లపై ముగిసిన

ఏపీఈఆర్‌సీ ప్రజాభిప్రాయ సేకరణ

గుంటూరు, జనవరి 31: 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన డిస్కమ్స్ వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలతోపాటు 5వ నియంత్రణ కాలం మొత్తానికి ఎస్ఎల్‌డీసీ వ్యాపారానికిగాను సమగ్ర ఆదాయ అవసరాలు, వీలింగ్ ధరలపై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) చేపట్టిన బహిరంగ ప్రజాప్రభిసేకరణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. విశాఖపట్నం నుంచి ఏపీఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి నేతృత్వంలో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమం సర్కిల్ కార్యాలయాలతో పాటు డివిజనల్ కార్యాలయాల్లోనూ నిర్వహించారు. గుంటూరు సంగడిగుంట విద్యుత్‌భవన్‌లోని స్కాడా భవనంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన అతః వీడియో కాన్ఫరెన్స్‌కు గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ ఆవుల మురళీకృష్ణయాదవ్, ఎస్ఏవో పాశం రామిరెడ్డి ఇతర అధికారులు హాజరయ్యారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్ర 4 గంటల వరకు వీడియోకాన్ఫరెన్స్ జరిగింది. కాగా ఈ సమావేశానికి వినియోగదారుల నుంచి ఆశించిన స్పందన కనిపించలేదు.

సీఆర్‌డీఏ సర్కిల్ కార్యాలయంలోనూ...

తుళ్ళూరులోనున్న సీఆర్‌డీఏ సర్కిల్ కార్యాలయంలోనూ ఏపీఈఆర్‌సీ చేపట్టిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ముగిసింది. ఇక్కడ సర్కిల్ కార్యాలయంలో ఆపరేషన్‌ఎస్ఈ ప్రత్తిపాటి విజయ్‌కుమార్‌తో పాటు ఇతర అధికారులు హాజరయ్యారు.



రోడ్డుపై భారీగా బాణాసంచా పేల్చుతున్న వైసీపీ శ్రేణులు

ఆసరా.. రభస..

- భారీ ఎత్తున బాణాసంచా పేలుళ్లు
- డ్వాక్రా మహిళల చెవులకు చిల్లు.. సభ నుంచి పరుగులు
- రోడ్డు ఆక్రమించి సభ ఏర్పాటు.. ప్రజలకు తప్పని ట్రాఫిక్ కష్టాలు

గురజాలటౌన్, జనవరి 31: గురజాల పట్టణానికి మళ్లీ దీపావళి పండుగ వచ్చిందేమోనని పట్టణ ప్రజలు అవాక్కయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యాన పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం సాయంత్రం వైఎస్ఆర్ ఆసరా సభ బాణాసంచా రబసను సృష్టించింది. సభ ప్రారంభం ముందు నుంచి పూర్తయ్యే వరకు బాణా సంచా పేలుస్తూనే ఉన్నారు. సభ వద్దకు వచ్చిన డ్వాక్రా మహిళల చెవులకు చిల్లులు పడేలా శబ్దాలు ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇవేకాక భారీ స్థాయిలో డీజే, మైకులు శబ్దాలు భారీగా పెంచడంతో అసహనానికి గురయ్యారు. సభకు పొదుపు సంఘాల మహిళలు వెలుగు, మెప్మా సిబ్బంది తరలించారు. శబ్దాలు భరించలేక మహిళలు సభలో మహేశ్వరరెడ్డి మాట్లాడుతుండగానే లేచి బయటకువెళ్లారు. ఇదిగమనించిన ఎమ్మెల్యే కాసు భోజనాలు ఉన్నాయని చెప్తున్నప్పటికీ మహిళలు వినిపించుకోకుండా వెళ్లిపోయారు సభను ఆర్డీవో కార్యాలయం ముందు నడిరోడ్డుపై ఏర్పాటు చేయడంతో రోడ్డులో సగ భాగం పూర్తిగా మూసివేశారు. దీంతో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పలేదు.

వైసీపీ.. ఓ దొంగల ముఠా పార్టీ



విలేకరులతో మాట్లాడుతున్న కన్నా లక్ష్మీనారాయణ

- ఓటర్ల జాబితాలోనూ వైసీపీ దొంగలు
- శ్రుతిమించుతున్న అరాచకాలు, దౌర్జన్యాలు
- తిరగబడాలంటే క్షణం పట్టదు..
- టీడీపీ శ్రేణులు సంయమనం పాటించాలి
- టీడీపీ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ధ్వజం

అచ్చంపేట, జనవరి 31 : రాష్ట్రంలోని ఇసుక, మద్యం, ఓట్లపై వైసీపీ దొంగలు పడ్డారని టీడీపీ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శలు చేశారు. బుధవారం పల్నాడుజిల్లా అచ్చంపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వైసీపీ ఓ దొంగల ముఠా పార్టీ అని, ఆ పార్టీ నేతలంతా పిరికి పందలేనని దుయ్యబట్టారు. అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలోని సహజ వనరులను లూటీ చేయటమే వారి పనిగా మారిందని, ఒక్క ఇసుకను కొల్లగొట్టడం ద్వారానే రూ. కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. అలాగే మద్యాన్ని రాష్ట్ర ప్రధాన ఆదాయ వనరుగా మార్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సీఎం జగన్‌రెడ్డి తనదైన నాశికరం మద్యం బ్రాండ్లను ప్రభుత్వ మద్యంషాపుల్లో విక్రయిస్తూ సామాన్య, పేద ప్రజల ప్రాణాలను బలిగొంటున్నాడని, రాష్ట్రంలో కల్తీ మద్యం తాగి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సీఎం జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతాడని నిలదీశారు. ఒక సంవత్సర కాలంగా ఓటర్ల జాబితాపై సీఎం జగన్‌రెడ్డి కన్ను పడిందన్నారు. ఈ దఫా ఎలాగైనా గెలవాలన్న కుతంత్రంతోనే ఓటర్ల జాబితాలోనూ అవకతవకలకు తెరలేపాడని ఆరోపించారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మేలు చేసి ఓట్లు అడగాలి, కానీ వైసీపీ ప్రభుత్వం దొంగ ఓట్లపై ఆధారపడిందని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ గెలవదనే భావనలోకి వెళ్ళిన ఆ పార్టీ నేతలు అన్నింటా అక్రమాలకు పాల్పడుతూ అరాచకాలకు, అల్లర్లకు పూనుకుంటున్నారని మండిపడ్డారు. ఇలాంటి సమయంలోనే టీడీపీ శ్రేణులు సంయమనం పాటించాలని కన్నా సూచించారు. తిరగబడాలంటే క్షణం పట్టదని, ఇలాంటివి ఎన్నో సంవత్సరాలుగా చూస్తున్నానని, వైసీపీ దొంగలముఠాను శాశ్వతంగా ఇంటికి పంపాలని, ఆ బాధ్యతను ప్రజలే తీసుకుంటారని కన్నా లక్ష్మీనారాయణ టీడీపీ శ్రేణులకు సూచించారు.

పాలనంతా ఆ నలుగురి చేతుల్లోనే..

- ఇదేనా సామాజిక న్యాయం ?
- మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆలపాటి

తెనాలి అర్బన్, జనవరి 31 : సామాజిక న్యాయం గురించి పదే పదే ప్రస్తావిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన పాలనను సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ.సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులలో పెట్టారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విమర్శించారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ, మాజీ సీఎం చంద్రబాబునాయుడు సభలకు భారీగా జనం తరలి వస్తుంటే పరదాల మాటున తిరిగే ముఖ్యమంత్రి ఫ్యాషన్ షోలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలోకి వచ్చాక పేదల స్థితిగతులు మారాయని గుండెలపై చేయి వేసుకుని చెప్పగలరా అని ప్రశ్నించారు. ఈ చేత్తో పథకాలు ఇచ్చి ధరలు పెంచి మరో చేత్తో ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారని, గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని పక్కన పెట్టడంతో రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్లేలా చేశారని ఆరోపించారు. మద్యం నిషేధం తెస్తామని చెప్పి విచ్చలవిడిగా మద్యం, మత్తు పదార్థాలు దొరికేలా చేశారని, ఎన్నో రెట్ల రేట్లు పెంచి మద్యం ద్వారా భారీ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, ప్రభుత్వ మద్యం తాగిన వారంతా అనారోగ్యం పాలయ్యారని ఆరోపించారు. ఏ వర్గాన్ని, ఏ ప్రాంతాన్ని వదలకుండా మోసం చేసిన వైసీపీ నాయకులు అన్ని వనరులను దోచుకున్నారని, ఎన్నికలు సమీపించడంతో పార్టీలో ఉన్న వారంతా బయటకు పోతూ ఉంటే ఎలా వ్యవహరించారో అర్థం అవుతుందన్నారు. దోచుకోవడం, దాచుకోవడం మినహా వైసీపీ పాలనలో మరేం లేదని, చరిత్ర హీనులుగా జగన్ మిగిలిపోయారని విమర్శించారు. సమావేశంలో పార్టీ నాయకులు పెండేల వెంకట్రావు, షేక్ ఖలీల్, జొన్నాదుల మహేష్ త్రిమూర్తి, పిన్నారావు, డాక్టర్ శేషగిరిరావు, తాడిబోయిన హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషనా.. వైసీపీ కార్యాలయమా ?

- టీడీపీ ఫ్లెక్సీల చింపి వేసిన గుర్తుతెలియని దుండగులు
- టీడీపీ నేతలనే అదుపులోకి తీసుకున్న పోలీసులు

కారంపూడి, జనవరి 31: పోలీస్ స్టేషనా.. వైసీపీ కార్యాలయమా అన్నట్టు మండల కేంద్రమైన కారంపూడి పోలీస్‌స్టేషన్ తయారైందని టీడీపీ నేతలు మండిపడుతున్నారు. మండలంలోని గాదెవారిపల్లెలో మంగళవారం రాత్రి టీడీపీ ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టారు. అయితే పోలీసులు ఇందుకు సంబంధించి టీడీపీకి చెందిన ఆరుగురిని బుధవారం స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. దీనిపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పార్టీ ఫ్లెక్సీని తగులబెట్టిన వారిపై చర్యలు తీసుకోకుండా తమ పార్టీ నేతలను అదుపులోకి తీసుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే సమాధానం చెప్పే వారే కరువయ్యారన్నారు. పోలీస్‌స్టేషన్ వైసీపీ కార్యాలయంగా మారిందని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గురజాలలో వైసీపీ నేత కిడ్నాప్ ?

- పోలీసులే ఎత్తుకెళ్లి వివిధ స్టేషన్ల చుట్టూ తిప్పిన వైనం..

పిడుగురాళ్ళ, జనవరి 31, పల్నాడుజిల్లా గురజాల నియోజకవర్గంలోని, గురజాల నగర పంచాయతీ 12 వార్డు వైసీపీ కౌన్సిలర్ మహంకాళి అనిత భర్త నీలం రాజును బుధవారం పోలీసులు బలవంతంగా తీసుకు వెళ్లారని కుటుంబ సభ్యులకు ఆరోపించారు. వారు తెలిపిన సమాచారం మేరకు.. బుధవారం నీలంరాజును పోలీసులు బలవంతంగా తీసుకెళ్లి మాచవరం పోలీస్ స్టేషన్‌లో రాత్రి వరకు ఉంచారన్నారు. అయితే నీలం రాజు భార్య తన భర్త ఆచూకీ కోసం పోలీసులను ఎంత అడిగినా ఎవ్వరూ సమాధానం చెప్పలేదని అన్నారు. దీంతో తామే వివిధ పోలీసు స్టేషన్లలో వాకబు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా పోలీసులను వాకబు చేయగా సమాధానం తెలియరాలేదన్నారు. ఎంత ప్రయత్నించినప్పటికీ పోలీసులు మాత్రం నీలం రాజు తమ అదుపులో ఉన్నాడన్న విషయాన్ని బయటకు చెప్పడంలేదని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే.. జనవరి 23న నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వైసీపీకి రాజీనామా చేశారు. ఎంపీకి మద్దతుగా వైసీపీ కౌన్సిలర్ మహంకాళి అనిత భర్త నీలం రాజు కూడా వైసీపీ పార్టీకి రాజీనామాచేసి ఎంపీని కలిసివచ్చాడు. అంతకుముందే కొన్నినెలల క్రితం గురజాలలో ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా మహంకాళి నీలం రాజు కొన్ని ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వాటిల్లో గురజాల వైసీపీకి చెందిన కొందరి ఫోటోలు లేకపోవడంతో ఆ ఫ్లెక్సీలను వైసీపీ శ్రేణులు తొలగించారు. అప్పటి నుంచి రాజు వైసీపీ కార్యక్రమలకు దూరంగా ఉంటున్నాడు. అనంతరం వైసీపీకి రాజు రాజీనామా చేశారు. ఇప్పుడు ఈ కిడ్నాప్? వ్యవహారం గురజాలలో కలకలం సృష్టిస్తోంది.

పత్తి కొనుగోళ్ల నిలుపుదలపై

వదంతులు నమ్మవద్దు

- కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గుంటూరు బీ.ఎం.

గుంటూరు సిటీ, జనవరి 31: జనవరి తర్వాత సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు వస్తున్న వదంతులు రైతులు నమ్మవద్దని గుంటూరు బ్రాంచ్ మేనేజర్ (బీ.ఎం) బుధవారం విజ్ఞప్తి చేశారు. సీసీఐ సెంట్రల్ నోడల్ ఏజెన్సీగా ప్రస్తుత సీజన్‌లో పత్తికి సంబంధించి కనీస మద్దతు ధర కార్యకలాపాలను చేపట్టిందని తెలిపారు. సమీపంలోని కొనుగోలు కేంద్రంలో సీసీఐ మద్దతుధర వివరాలను రైతులు తెలుసుకోవచ్చునని తెలిపారు. రేట్లు మొదలైన సమాచారం కోసం రైతులు సీసీఐ వెబ్‌సైట్ www.cotcorp.org.in ని సందర్శించాలని సూచించారు. సీసీఐ రైతుల నుంచి మంచి సగటు నాణ్యత గ్రేడ్ పత్తి సేకరణను కొనసాగిస్తుందని, రైతులు పంటను విక్రయించడంలో భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.



సీఈవోకు పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న జడ్పీ అధికారులు

జడ్పీ సీఈవోగా వసంతరాయుడు

గుంటూరుసిటీ, జనవరి 31: గుంటూరుజిల్లా పరిషత్‌కు ఎట్టకేలకు శాశ్వత సీఈవో వచ్చారు. ఎన్వీబీఎస్ వసంత రాయుడు బుధవారం జడ్పీ సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. గతంలో అమలా పురం ఆర్డీవోగావున్న అయనను గుంటూరు జిల్లా పరిషత్ సీఈవో గా నియమిస్తూ గతేడాది అక్టోబరు 22న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తర్వాత జాప్యం జరగడంతో ఎన్నికల కమిషన్ అనుమతి కోసం ఇన్నిరోజులు ఎదురు చూశారు. ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సీఈవోగా వసంత రాయుడు విధుల్లో చేరారు. తొలుత కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డిని కలిసిన వసంతరాయుడు, తర్వాత జిల్లా పరిషత్‌కు వచ్చారు. డిప్యూటీ సీఈవో జే.మోహనరావు తదితరులు పుష్ప గుచ్చాలతో కొత్త సీఈవోకి స్వాగతం పలికారు.

గుంటూరులో బాలల హక్కుల కమిషన్ పర్యటన



బాల సదనంలో వివరాలు తెలుసుకుంటున్న కమిషన్ చైర్మన్ కేసరి అప్పారావు

గుంటూరుసిటీ, జనవరి31: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసరి అప్పారావు, సభ్యురాలు టీ.ఆదిలక్ష్మి బుధవారం గుంటూరులో పర్యటించారు. జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణంలోని మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనంను తనిఖీ చేసి, వివిధ రికార్డులను, రిజిస్టర్లను, బాలికల వివరాలను పరిశీలించారు. అక్కడ బాలికలకు కల్పించిన సౌకర్యాలను, వసతులు, బాలికల ఆరోగ్య, విద్య, ప్రగతి, తదితర వివరాలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాలికలందరి రక్షణ నిమిత్తం తీసుకోవాల్సిన వివిధ చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. బాలికలకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. బాల సదనంలోని సౌకర్యాలు, సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తంచేసారు. కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రాజధాని ప్రాంతాన్ని అడవిగా మార్చారు

- ఒక్క అంగుళం అభివృద్ధిని కొనసాగించ లేదు
- 1506వ రోజుకు ఆందోళనలు

తుళ్లూరు,జనవరి 31: బంగారం లాంటి రాజధాని ప్రాంత భూములను అడవిగా మార్చారని, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క అభివృద్ధి పని అంగుళం కూడా ముందుకు కొనసాగలేదని రాజధాని అమరావతి నిర్మాణానికి 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డ్ అమరావతి.. సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు,రైతుకూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు బుధ వారం నాటికి 1506వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి పలువురు రైతులు మాట్లాడుతూ.. తమకు చెల్లించాల్సిన వార్షిక కౌలు చెల్లించకుండా సీఎం జగన్‌రెడ్డి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాజధానిని అభివృద్ధి చేయలేని, చేత కాని పాలకులు తక్షణమే పదవుల నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు. పచ్చి అబద్దాలతో సీఎం జగన్‌రెడ్డి పాలన చేయటం సిగ్గు చేటన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలతోపాటు తాడికొండ,మంగళగిరి నియోజకవర్గాలలో మూడు రాజధానులొద్దు అమరావతే ముద్దు అంటూ నినాదాలు చేశారు.



తుళ్ళూరు రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు



ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి సాంబశివరావును సన్మానిస్తున్న ప్రత్తిపాటి తదితరులు

టీడీపీలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం

- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 31 : రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు టీడీపీలోనే సముచిత స్థానం, గౌరవం ఉంటాయని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపార కార్యకలాపాలు చేసుకొనే పరిస్థితి ఉండేదని, గడిచిన ఐదు సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వం దానిని పూర్తిగా చెడగొట్టిందన్నారు. పైగా ఆర్యవైశ్యుల సంక్షేమం పట్టక పోగా వైసీపీ ఏలుబడిలో వారి పై దాడులు పెరిగాయని ప్రత్తిపాటి ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా ఎన్నికైన గుర్రం సాంబశివరావు, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులతో కలసి బుధవారం మాజీ మంత్రి ప్రత్తిపాటిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాంబశివరావును ప్రత్తిపాటి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేసి పేదల జీవితాలకు భరోసా కల్పించింది చంద్రబాబు హయాంలోనని, తర్వాత వారి సంక్షేమం, అభివృద్ధికి జగన్ ఒక్క పనైనా చేశారా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరాలుగా వ్యాపార కార్యకలాపాలు పూర్తిగా దెబ్బతిని అభద్రతతో ఉన్న ఆర్యవైశ్యులంతా టీడీపీ వైపే చూస్తున్నారని, వారంతా ఏకతాటి పైకి రావాలని, అభివృద్ధి నిరరోదక వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

కార్పొరేట్ ఆస్పత్రులపై ఐటీ దాడులు

- కీలక పత్రాలు, హార్డ్‌డిస్క్, పెన్‌డ్రైవ్‌లు స్వాధీనం

గుంటూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలోని నాలుగు కార్పొరేట్ ఆస్పత్రులపై ఆదాయపుపన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహించి సర్వే చేపట్టారు. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఈ సర్వేలు కొనసాగాయి. ఐటీశాఖ ఉన్నతాధికారులతో పాటు సిబ్బంది వీటిల్లో పాల్గొన్నారు. సర్వే సందర్భంగా కీలకపత్రాలు, కంప్యూటర్ హార్డ్ డిస్కులు, పెన్ డ్రైవ్‌లను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకొన్నట్లు తెలిసింది. ఏకకాలంలో కొత్తపేట పరిసరాల్లోని ఈ నాలుగు ఆస్పత్రులపై దాడులు నిర్వహించడం కార్పొరేట్ ఆస్పత్రుల వర్గాల్లో కలకలం రేకెత్తించింది. ఆయా ఆస్పత్రుల్లో తగిన బిల్లులు లేకుండా వైద్య చికిత్సలు చేయడం, రోగి వద్ద తీసుకొనే ఫీజుల కంటే బిల్లుల్లో నగదు మొత్తాన్ని తక్కువగా చూపిస్తున్నారన్న విషయాలపై ఫిర్యాదులు ఉన్నాయని, అందుకే ఆయా ఆస్పత్రులపై ఆదాయపన్నుల శాఖ అధికారులు దాడులు చేసినట్లు సమాచారం.

డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు

- గుంటూరు డీఆర్‌వోగా పెద్ది రోజ
- కృష్ణాజిల్లాకు చంద్రశేఖర్‌రావు..

గుంటూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పలువురు డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధానంగా గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర్‌రావుని బదిలీ చేసి కృష్ణా జిల్లా డీఆర్‌వోగా నియమించింది. అక్కడ విధులు నిర్వహిస్తున్న పెద్ది రోజని గుంటూరు డీఆర్‌వోగా పోస్టింగ్ చేసింది. ఆమె గతంలో నగరపాలకసంస్థ అదనపు కమిషనర్‌గానూ విధులు నిర్వహించారు. అలానే గుడివాడ మునిసిపల్ కమిషనర్ వీ.మురళీకృష్ణని సత్తెనపల్లి ఆర్‌డీవోగా, వరద సుబ్బారావు(పోలవరం)ని పులిచింతలకు, వల్లభనేని శ్రీనివాసరావు(పులిచింతల)ని ఎన్‌టీఆర్‌జిల్లా డీఆర్‌వోగా నియమించింది. కే రాజ్యలక్ష్మి('ఎంయూడీఏ)ని గుంటూరు నగరపాలకసంస్థ అదనపు కమిషనర్‌గా, లక్ష్మి శివకుమారి(జీఎంసీ అదనపు కమిషనర్)ని గోపాలపురం ఓఎన్‌జీసీ భూసేకరణ అధికారిగా, ఎం.వెంకట సుధాకర్(గోపాలపురం ఓన్‌జీసీని బాపట్ల సమగ్రశిక్ష ఏపీసీగా, ఎం.శిరీషని గుంటూరు డీటీడబ్ల్యూవోగా, జీ.సూర్యనారాయణరెడ్డిని చీరాల ఆర్‌డీవోగా, పీ.సరోజినిని నరసరావుపేట ఆర్‌డీవోగా, ఎం.శేషిరెడ్డిని కర్నూలు ఆర్‌డీవోగా బదిలీ చేసింది. ఎం వెంకట శివరామిరెడ్డి (డ్వామా పీడీ గుంటూరు)ని ధర్మవరం ఆర్‌డీవో, ఎం విశ్వేశ్వరరావుని ఏపీసీఆర్‌డీఏకి, కే.బాలకృష్ణని ఆరోగ్యశ్రీ అదనపు సీఈవోగా, బీ నర్మదమునిని పులిచింతల పల్నాడు పీఏ టూ స్పెషల్ కలెక్టర్‌గా, ఏ.కుమార్‌ని డ్వామా పీడీగా, సీహెచ్ సుధారాణిని బాపట్ల ఐసీడీఎస్ పీడీగా, బీఎల్ఎన్ రాజకుమారిని సత్తెనపల్లి ఆర్‌డీవో నుంచి కేఆర్‌ఆర్‌సీ ఏలూరు ఎస్‌డీసీగా నియమిస్తూ సీఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.25
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	119, 127, 138
చికెన్ విత్ స్కిన్	226.00
చికెన్ స్కిన్ లెస్	236.00

1,28,340 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 1,32,165 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,28,340 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 76,406 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	20200
నెంబరు. 5	11000	18800
273	13500	15000
341	9500	20000
4884	8500	16500
సూపర్ 10	18000	18000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	21000
బ్యాడిగి	9000	20000
దేవనూరు డీలక్స్	10500	20000
తెల్లకాయలు	5000	12500

మూడేళ్లు అవుతున్నా తట్ట మట్టి పోయలేదు

● అసంపూర్తి పనులపై కౌన్సిలర్ల ప్రశ్నల వర్షం


సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న వైసీపీ కౌన్సిలర్ గర్రె నాగేశ్వరరావు

పిడుగురాళ్ల, జనవరి 31 : కౌన్సిలర్‌గా ఎన్నికై మూడేళ్లు అవుతున్నా వార్డులో గుంతలు పూడ్చేందుకు తట్ట మట్టి కూడా పోయించలేకపోయా.. వార్డులోకి వెళ్తే జనం ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేకపోతున్నా.. ఏమిచెయ్యాలో చెప్పండం టూ 28వ వార్డు వైసీపీ కౌన్సిలర్ గర్రె నాగేశ్వరరావు అధికారులను ప్రశ్నించారు. ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్ కొమ్ము ముక్కంటి అధ్యక్షతన బుధవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో పలువురు అధికార పార్టీ కౌన్సిలర్లే అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఎజెండాలో లక్షలకు లక్షలు కేటాయిస్తున్నామంటూ చెప్పడం తప్ప వార్డుల్లో పనులేమి చేయడం లేదని కౌన్సిలర్ నాగేశ్వరరావు ప్రశ్నించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అన్నివార్డులకు సమానంగా నిధులు కేటాయించాలని, అలా కాకుండా కొన్ని వార్డులకు ఎక్కువ, కొన్ని వార్డు లకు తక్కువ నిధులు కేటాయించడం ఏమిటని 16వ వార్డు వైసీపీ కౌన్సిలర్ కత్తెరపు వాసుదేవరెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికి ఎన్నోసార్లు మా వార్డులో విద్యుత్ స్తంభాలు, మంచినీటి ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని కోరినా ఫలితం లేదని 27వ వార్డు కౌన్సిలర్ తురకా ముక్కంటి, ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్ కొమ్ము ముక్కంటికి సమావేశం హాలులోనే వినతిపత్రం అందజేశారు. ఇప్పటికి ఎన్ని ఇళ్లకు ట్యాప్ కనెక్షన్లు ఇచ్చారని 8వ వార్డు వైసీపీ కౌన్సిలర్ గుర్రం అప్పిరెడ్డి అడిగిన ప్రశ్నకు 28 వార్డుల్లో 8 వేల కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ట్యాప్ కనెక్షన్లు ఒక్క వార్డు పూర్తిగా చేయకుండా సగం సగం వేయడం ఏమిటని కౌన్సిలర్ కొక్కెర శ్రీను ప్రశ్నించారు. ఏఐఐబీ నిధులతో పట్టణంలో మూడు వాటర్ ట్యాంక్‌లు నిర్మాణం చేయాల్సి ఉండగా బిల్లులు ఇవ్వకపోవడం వల్ల మెగా ఇంజనీరింగ్ సంస్థ పనులు ఆపివేశారని అధికారులు తెలిపారు. మాయబజార్ వీధిలో గతంలో వేసిన సీసీ రోడ్డుకు బిల్లు చెల్లించామని అధికారులు ఎజెండాలోని అంశాన్ని చదువుతుండగా పలువురు కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసలు మాయబజార్‌లో సీసీ రోడ్డు ఎప్పుడు వేశారో వాటి వివరాలు తెలుపాలని కోరగా, ప్రస్తుతం అందుబాటులో లేవని అధికారులు సమాధానమిచ్చారు. పలు వార్డుల్లో బోర్లు పాడైపోయినా ఒక్క దానికి కూడా మరమ్మతులు చేయలేదని కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు మున్సిపల్ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని, పరిస్థితి చక్కబడిన తరువాత బిల్లులు చెల్లింపులు చేస్తామని ఇన్‌చార్జ్ చైర్మన్ కొమ్ము ముక్కంటి సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైసీపీ ప్రచార పిచ్చి..!

● ఆర్టీసీ డిపోలో ఫ్లెక్సీల ఏర్పాటు


ఆర్టీసీ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన వైసీపీ సిద్ధం ఫ్లెక్సీలు

పిడుగురాళ్ల, జనవరి 31 : స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో సిద్ధం ఫ్లెక్సీలను వైసీపీ నాయకులు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ఆ హోర్డింగ్‌లకు ప్రభుత్వ పథకాల ప్రచారానికి సంబంధించిన ఫ్లెక్సీలు మాత్రమే వేయడం జరిగింది. ఇప్పుడు సిద్ధం ఫ్లెక్సీలు వెలవడాన్ని చూసి పలువురు ప్రయాణికులు ఇదేమిటంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆర్టీసీ అధికారులను వివరణ కోరగా మంగళవారం రాత్రి సమయంలో ఎవరో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి చర్యలు తీసుకుంటామన్నారు.

3 నుంచి రైల్వేగేటు మూసివేత

పిడుగురాళ్ల, జనవరి 31 : పిడుగురాళ్ల నుంచి న్యూ పిడుగురాళ్ల రైల్వేస్టేషన్ మధ్యలో వున్న 61వ నెంబరు క్రాసింగ్ రైల్వేగేటును ఆరు నెలలపాటు మూసివేస్తున్నట్టు గుంటూరు రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లెవల్ క్రాసింగ్ పిడుగురాళ్ల పట్టణం, కోనంకి మధ్య అనుసంధానం చేసేందుకు 61వ నెంబరు గేటును మూసివేసి ప్రజలకు 60వ నెంబరు గేటు ద్వారా రహదారి అందించడం జరుగుతుందని రైల్వే అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఆరు నెలలపాటు గేటు మూసివేయడం జరుగుతుందన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూస్తాం : కమిషనర్


కమిషనర్ నాగేశ్వరరావును అభినందిస్తున్న సాంబయ్య తదితరులు

దాచేపల్లి, జనవరి 31 : రానున్న వేసవి కాలంలో దాచేపల్లి నగర పంచాయతీలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని దాచేపల్లి నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా బుధవారం బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావు తెలిపారు. సాధారణ బదిలీలలో భాగంగా నెల్లూరు జిల్లా ఆత్మకూరు నుంచి దాచేపల్లి నగర పంచాయతీ కమిషనర్‌గా నాగేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. నగర పంచాయతీలో తాగునీరు, పారిశుధ్య సమస్య ఇతర అంశాలపై దృష్టి సారించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటానని ఆయన వివరించారు. దాచేపల్లి మున్సిపల్ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, వైస్ చైర్మన్లు షేక్ మస్తాన్‌బి, ఖాదర్‌బాషా, కొమరాబత్తిన అన్నపూర్ణ, విజయకుమార్, రఘు తదితరులు కమిషనర్‌ను అభినందించారు.

ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

మాచవరం, జనవరి 31: రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలలో 3వ గ్రేడ్ ఎఎన్ఎంలుగా సుమారు 14 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు. అయితే 2019 నుంచి నిర్వహిస్తున్న ఆర్‌సిహెచ్ ఆన్‌లైన్ వర్క్‌ను ఇప్పటి వరకు సచివాలయాల హెల్త్ సెక్రటరీలు లేదా దానికి సంబంధించిన అలవెన్స్‌ను ఒక్క రూపాయి కూడా తమకు ఇవ్వకుండా ఎంఎల్‌హెచ్‌పిలకు ఇవ్వటం ఏమిటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రతి పనికి మమ్మల్ని ఉపయోగించుకొని లబ్ధి ఎంఎల్‌హెచ్‌పీలకు సూచించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వైద్యాధికారికి, ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాల ఎఎన్ఎంలు బుధవారం అందజేశారు.

ఎలక్ట్రిసిటీ డ్యూటీ చార్జీని తగ్గించాలి

మాచర్ల, జనవరి 31 : మిల్లులకు విధిస్తున్న ఎలక్ట్రిసిటీ డ్యూటీ చార్జీని తగ్గించాలని పల్నాడు ఏరియా రైస్ మిల్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో వారు పాల్గొని సమస్యలను వివరించారు. ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమస్యలను తెలుసుకున్నారు. అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ యూనిట్‌కు రూపాయి నుంచి 6 పైసలకు తగ్గించాలని కోరారు. ట్రూఅప్ చార్జెస్, ఎఫ్‌పీసీసీఏ చార్జెస్ తీసి వేయాలన్నారు. సమస్యలను విన్నవించిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరావు, కార్యదర్శి మల్లికార్జునరావు, సభ్యులు చిన కొండలు, నారాయణ, రామచంద్రయ్య, సత్యనారాయణ, అప్పారావు, లింగయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ హరిబాబు, డీఈఈ రామయ్య, ఏఈఈ హైమావతి, చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఫ్లెక్సీల ఏర్పాటు

● ఎస్సీ నేతల ఫిర్యాదుతో తొలగింపు

గురజాల టౌన్, జనవరి 31 : పట్టణంలో బుధవారం పలు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాలు ఉండడంతో అధికార పార్టీ నేతలు అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీంతో అంబేద్కర్ విగ్రహం కనిపించకుండా పోయింది. దీనిపై ఎస్సీ ప్రజా సంఘాలు మండిపడ్డాయి. కమిషనర్‌కు ఫోన్ చేసి ఫ్లెక్సీలను తొలగించాలని, లేకుంటే ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. దీంతో కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది ఫ్లెక్సీలను తొలగించారు.

నాటుసారా స్వాధీనం

మాచర్ల, జనవరి 31: పట్టణంలోని కోడెల శివప్రసాదరావు కాలనీలో బుధవారం సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. చెక్కుల బ్రిడ్జి వద్ద బానావత్ బుజ్జి అనే మహిళ 10 లీటర్ల నాటుసారా కలిగి ఉండడాన్ని గుర్తించి సారా స్వాధీనం చేసుకోవడంతోపాటు బుజ్జిని అదుపులోకి తీసుకున్నారు. న్యాయాధికారి ఎదుట హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు అధికారులు తెలిపారు.

టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారం

● వైసీపీ పాలనలో పెరిగిన బీసీల హత్యలు
● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి


సదస్సులో మాట్లాడుతున్న జూలకంటి బ్రహ్మారెడ్డి

వెల్దుర్తి, జనవరి 31 : బీసీలకు రాజ్యాధికారం టీడీపీతోనే సాధ్యమని ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. వెల్దుర్తిలో బుధవారం నిర్వహించిన జయహో బీసీ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. టీడీపీని బీసీలు తమ సొంత పార్టీగా భావించారన్నారు. ఎన్టీఆర్ బీసీలకు 24 శాతం రిజర్వేషన్ కల్పించగా, చంద్రబాబు 34 శాతంకు పెంచారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీలపై దాడులు అధికమయ్యాయన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే బీసీలకు రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్నారు. బీసీలపై జరిగిన దాడులపై కరపత్రాన్ని రూపొందించి ప్రతి బీసీ కుటుంబానికి చేరవేస్తామన్నారు. వైసీపీ నేతలు పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో పిన్నెల్లి సోదరులు అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. అక్రమ దారిలో కోట్లకు పడగలెత్తారన్నారు. రానున్న ఎన్నికలు పేద ప్రజలకు, పిన్నెల్లి బ్రదర్స్‌కు మధ్య యుద్ధమన్నారు. రానున్న ఎన్నికల్లో మాచర్లలో టీడీపీ జెండాను ఎగురవేద్దామన్నారు. టీడీపీ క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర సభ్యుడు గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీలకు సముచితస్థానం టీడీపీలో సాధ్యమన్నారు. బీసీలు మొదటి నుంచి టీడీపీకి అండగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్కినపల్లి బాలయ్య, మద్దిరాల గంగాధర్, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు మున్నా రాంబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు పులుసు శివారెడ్డి, వీరాస్వామి యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్లయ్య, కార్యదర్శి రమణయ్య, మధు యాదవ్, గుండాల శ్రీనివాసారావు, షంబోజు వేణు, గోరంట్ల నాగేశ్వరరావు, హనుమంతురావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్, బండారు కృష్ణవేణి, కొండలు, సోముల వెంకటేశ్వర్లు, అప్పిరెడ్డి, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పు గుణపాఠం కావాలి

రెంటచింతల, జనవరి 31 : ఇన్నర్ రింగురోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని వైసీపీ ప్రభుత్వం వేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడం జగన్ ప్రభుత్వానికి గుణపాఠం కావాలని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం రెంటచింతలలోని అంబేద్కర్ కాలనీలో పాస్టర్ ఐజాక్ గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార గర్వంతో జగన్‌రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడు కేసులని సుప్రీం తీర్పుతో వెల్లడైందన్నారు. మాచర్లలో బీసీ నేతలను మట్టుపెట్టడమే లక్ష్యంగా అధికార పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని త్వరలోనే అన్నింటికి సమాధానమిస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి, శ్రీనివాసరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొంటు సుమంత్‌రెడ్డి, బోడపాటి రామకృష్ణ, చేర్రెడ్డి కృష్ణారెడ్డి, దళిత నేతలు ఐజాక్, సామ్యేల్, జ్ఞానయ్య, దానయ్య, సిల్వరాజ్, బాల ఏసు, మునినాయక్, సిద్దయ్య, మూలి రాయపరెడ్డి, అప్పయ్య, గోగుల వెంకట్రామిరెడ్డి, మంచికల్లు శివ, మామిడి రవి తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్ల ఏర్పాటు యత్నాన్ని అడ్డుకున్న స్థానికులు

కారంపూడి, జనవరి 31: ప్రభుత్వ భూమిలో ప్లాట్ల ఏర్పాటుకు ఓ వ్యక్తి యత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. ఈ సంఘటన బుధవారం మండలంలోని ఒప్పిచర్ల గ్రామ గురజాల రోడ్డులో జరిగింది. 337/3సీబీ స్థలంలో 16.30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 30 సెంట్లను స్కూల్‌కు కేటాయించారు. కాగా 2007లో సదరు సర్వే నంబరులో ఎకరం భూమికి నాగభూషణం అనే వ్యక్తి డీకే పట్టా పొందారు. అయితే సదరు వ్యక్తి తనకు సంబంధించిన భూమిలో కాకుండా మరో చోట ప్లాట్లు ఏర్పాటు చేసేందుకు యత్నించాడు. దీంతో నాగభూషణం వర్గీయులకు, స్థానికులకు మధ్య వాగ్వాదం జరిగింది. కాగా స్థానికులు కారంపూడికి చేరుకొని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. తాము ఎన్నో యేళ్లుగా అదే ప్రాంతంలో జీవిస్తున్నామన్నారు. నాగభూషణం తనకు సంబంధించిన స్థలంలో కాకుండా మరో చోట ప్లాట్లు ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్నారన్నారు. దీనిపై తహసీల్దార్‌ను వివరణ కోరగా నాగభూషణం తనకు సంబంధించిన స్థలంలో కాకుండా ప్రభుత్వ స్థలంలో ప్లాట్లు ఏర్పాటుకు యత్నిస్తే చర్యలు తప్పవన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా వెంకటదాసు

మాచర్ల రూరల్, జనవరి 31: మాచర్ల మున్సిపల్ కమిషనర్‌గా వెంకటదాసు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నంద్యాల నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. కాగా ఇప్పటి వరకు విధులు నిర్వహిస్తున్న రమణబాబు బదిలీపై బుచ్చిరెడ్డిపాలెంకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వెంకటదాసు, రమణబాబులను కార్యాలయ సిబ్బంది దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మాచర్ల, జనవరి 31: పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ మాచర్ల చిన ఏసోబు ఆధ్వర్యాన నిర్వహించారు. ఎక్స్‌అఫిషియో మెంబర్‌గా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. వచ్చే యేడాదికి సంబంధించి బడ్జెట్‌కు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న కమిషనర్ రమణబాబును దుశ్శాలువాలతో సన్మానించారు. పట్టణాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రానున్న రెండు నెలలు కీలకం : పీఆర్కే

మాచర్ల, జనవరి 31: రానున్న రెండు నెలలు చాలా కీలకమని, అందరూ ప్రజలతో మమేకమవ్వాలని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో బుధవారం ఆయన కౌన్సిలర్లతో సమావేశమయ్యారు. ప్రస్తుత కోఆప్షన్ సభ్యుల స్థానంలో బెజ్జం వరలక్ష్మి, అంగర్‌బాషాలు కొనసాగుతారన్నారు. అనంతరం వారిని దుశ్శాలువలు, పూలమాలలతో సన్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మదార్‌సాహెబ్, పోలా శ్రీనివాసరావు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.


కౌన్సిలర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీఆర్కే

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పీఆర్కే ఆర్థికసాయం

మాచర్ల రూరల్, జనవరి 31: మండలంలోని పశువేములకి చెందిన వలంటీర్ పండ్ల శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రూ.లక్షను శ్రీనివాసరావు కుటుంబసభ్యులకు అందించారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి

తాళ్లపల్లికి చెందిన పలు టీడీపీ కుటుంబాలు బుధవారం ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

కానుకమాత తిరునాళ్లకు సర్వం సిద్ధం

రెంటచింతల, జనవరి 31 : కానుకమాత 174 తిరునాళ్లకు సర్వం సిద్ధమైనట్లు చర్చి విచారణాగురువులు వైఎల్ మర్రెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 2న నిర్వహించబోయే తిరునాళ్లకు చర్చిలను సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దామన్నారు. తిరునాళ్ల మహోత్సవానికి నల్గొండ జిల్లా బిషప్ గోవిందు జోజి హాజరవుతారని, ఆయన నేతృత్వంలో పండుగ పూజలు నిర్వహిస్తామన్నారు. డీకన్ కోడిగంటి నిఖిల్, సహాయ విచారణ గురువులు అగస్టీన్ పాల్గొన్నారు.

రోప్ స్కిప్పింగ్‌లో అంబేద్కర్ గురుకుల విద్యార్థినికి బంగారు పతకం

విజయపురిసౌత్, జనవరి 31: భీమవరంలో గత నెల 28 నుంచి 30వ తేదీ వరకు జరిగిన అండర్-19 రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్‌లో స్థానిక అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థిని బ్యూలా బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ మేరి మంజుల తెలిపారు. బ్యూలా జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. బ్యూలాతోపాటు బ్రౌంజ్ మెడల్ సాధించిన అనితను కళాశాలలో అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీ మహబూబ్, పీఈటీ నసీమ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మాచర్ల, జనవరి 31 : మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని వెల్దుర్తి, అనుపు, కొప్పునూరు, మండాది పరిధిలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ల పరిధిలో గురువారం విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ రామయ్య తెలిపారు.

కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే అనుచరులు

● మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు, జనవరి 31 : నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అనుచరులు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రోసూరు మండలంలోని పీసపాడులో టీడీపీ నాయకులపై దాడికి ప్రయత్నించటం, కర్రలు, రాడ్డులు, రాళ్ళు పట్టుకొని పుర వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. నియోజకవర్గంలో ఎంతో మందిపై అక్రమంగా అధికార పార్టీ నేతలు కేసులు బనాయించారన్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో విఫలమయ్యారని, సినిమా చూసినట్టు చూడటం మంచి పద్ధతి కాదన్నారు.

అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా బాలీసైదు


బాలీ సైదు

సత్తెనపల్లి, పెదకూరపాడు, జనవరి 31 : సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా పెదకూరపాడుకు చెందిన సీనియర్ న్యాయ వాది షేక్ బాలీ సైదు నియమితులయ్యారు. బాలీ సైదు స్థానిక కోర్టుల్లో 16 సంవత్సరాలుగా న్యాయవాదిగా పని చేస్తున్నారు. బాలీ సైదును పలువురు న్యాయవాదులు అభినందించి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

తొలగించిన వైసీపీ బోర్డు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గురజాలటౌన్, జనవరి 31: సచివాలయాలకు వైసీపీ బోర్డులు ఉండడంపై ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురితమైన వార్తకు స్పందన లభించింది. పట్టణంలోని బ్రహ్మనాయుడు కూడలిలో సచివాలయానికి ఉన్న బోర్డును అధికారులు తొలగించారు.

క్రోసూరు ఎంపీడీవో బదిలీ

క్రోసూరు, జనవరి 31 : క్రోసూరు ఎంపీడీవో బిక్కి మహేష్ బాబు ప్రకాశం జిల్లా పెదచర్లపల్లి మండలానికి బదిలీ అయ్యారు. రిటైర్‌మెంట్ దగ్గరకు వచ్చిన మహేష్ బాబు బదిలీ మండలంలో చర్చనీయంశమైంది. అయితే ఇక్కడకు ఎవరినీ ఎంపీడీవోగా నియమించలేదు. ఈవోపీఆర్‌డీ శివ రామయ్యకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. బదిలీపై వెళ్తున్న మహేష్‌బాబును బుధవారం కార్యాలయంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు, మండల పరిషత్ ఉద్యోగులు సత్కరించి వీడ్కోలు పలికారు.

ఆదర్శనీయుడు కిషోర్

పెదకూరపాడు, జనవరి 31 : ప్రతి ఉద్యోగి కిషోర్ కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలని క్రోసూరు మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తూ బుధవారం ఉద్యోగ విరమణ చేసిన కనుమూరి కిషోర్ కుమార్ దంపతులను మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు, సర్పంచ్ గుడిపూడి రాజు, మాజీ జడ్పీటీసీ షేక్ మస్తాన్ షరీఫ్, కంకణాల శివాజీ, మాజీ సర్పంచ్ బచ్చు హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శులు నర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ముగిసిన జిల్లా స్థాయి ప్రతిభా పోటీలు

పెదకూరపాడు, జనవరి 31 : మండలంలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ హైస్కూల్ రామ్‌సా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభా పోటీలు బుధవారం ముగిశాయి. వ్యాస రచన, డిబేట్, డ్రాయింగ్, క్విజ్ విభాగాల్లో ఈ పోటీలు జరిగాయి. గెలుపొందిన విజేతలకు సత్తెనపల్లి ఉప విద్యా శాఖ అధికారి వెంకటేశ్వరరావు, మండల విద్యా శాఖ అధికారి ఏకుల ప్రసాదరావు నగదుతో పాటు మెమెంటోలను అందించారు. కార్యక్రమంలో కన్వీనర్ బీ.వెంకట రమణ, సినీ నిర్మాత నాగేశ్వరరావు, వీసీ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నాగభూషణం చౌదరి మృతి టీడీపీకి తీరని లోటు

బెల్లంకొండ, జనవరి 31 : బెల్లంకొండ మండలం కోళ్ళూరు గ్రామ మాజీ సర్పంచ్ మామిడి నాగభూషణం చౌదరి మృతి టీడీపీకి తీరని లోటు అని గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి అన్నారు. నాగభూషణం మృతదేహాన్ని బుధవారం ఆయన సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే నాగభూషణం చౌదరి మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు.

క్రీడాభివృద్ధికి డాక్టర్ కనుమూరి ఆర్థికసాయం

ముప్పాళ్ళ, జనవరి 31 : మండలంలోని నార్నెపాడు హైస్కూల్ విద్యార్థుల క్రీడాభివృద్ధికి గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు, గుంటూరు కొత్తపేటలోని కనుమూరి హాస్పటల్ అధినేత డాక్టర్ కనుమూరి శ్రీనివాసరావు రూ.40 వేలను అందించారు. విద్యార్థుల క్రీడా దుస్తులు, సామగ్రిని కొనుగోలు చేయాలని సూచించారు. గ్రామానికి చెందిన జెట్టి జగదీష్ రూ.40 వేలను హైస్కూల్ హెచ్ఎం వి.రమేష్‌కు బుధవారం అందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

మాచర్ల, జనవరి 31: ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మాచర్ల పట్టణంలో జరిగింది. 30వ వార్డుకు చెందిన మధిర లచ్చిరెడ్డి (40) కొంత కాలంగా అనారోగ్య కారణాలతో బాధపడుతున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. గమనించిన కుటుంబసభ్యులు పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలకు తీసుకురాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇరువురు సంతానం.

యువతకు ఉద్యోగాలివ్వడమే చంద్రబాబు లక్ష్యం

● సీఎం జగన్ దళిత ద్రోహి : మాజీ మంత్రి కన్నా


కార్యక్రమంలో కన్నాకు హారతులిస్తున్న మహిళలు

ముప్పాళ్ళ, జనవరి 31 : దళితులకు రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన నిధులు వేల కోట్లు దోచుకున్న ముఖ్యమంత్రి జగన్ దళిత ద్రోహి అని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని గోళ్ళపాడులో టీడీపీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం బుధవారం రాత్రి జరిగింది. కన్నా ఇంటింటికీ తిరిగి చంద్రబాబు మినీ మ్యానిఫెస్టో కరప త్రాలను అందించారు. కన్నా మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్ర సంపదను మొత్తం జగన్ దోచుకున్నాడని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన 27 పథకాలను జగన్ రద్దు చేశాడని ఆరోపించారు. రాష్ట్రంలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచి పేద ప్రజలపై ఆర్థిక భారం మోపిన ఘనత జగన్‌కే చెందుతున్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రకటించిన మహాశక్తి పథకం ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు రైతులకు అండగా ఏడాదికి రూ.20 వేలు అందించనున్నట్లు తెలిపారు. 20 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలివ్వడమే చంద్రబాబు లక్ష్యం అని కన్నా అన్నారు. ముందుగా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు, రావిపాటి మధుబాబు, నార్నెపాడు సర్పంచ్ యలమందరావు, గుర్రం నరేంద్ర, నానయ్య, డబ్బుకొట్టు నారాయణ, అత్తోట వెంకట కృష్ణ, గంగారాం ఖాశిం, కందుల మనోజ్, మహబూబ్ సుభాని, బండ్లమూడి అప్పారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు : కన్నా

సత్తెనపల్లి జనవరి 31 : సుప్రీంకోర్టు తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడం అభినందనీయం అన్నారు. అధికార గర్వంతో జగన్ పెట్టిన కేసులు తప్పుడు కేసులని సుప్రీంకోర్టులో వెల్లడైందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్షాల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు చంద్రబాబు వెంటే ఉన్నారన్నారు. ఎన్నికలలో జనసేన, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

వార్డులలో భవిష్యత్తుకు గ్యారంటీ

సత్తెనపల్లి జనవరి 31 : పట్టణంలోని 8వ వార్డు టీడీపీ అధ్యక్షుడు చిలకా శ్యామ్ ఆధ్వర్యంలో బుధవారం ఆ వార్డులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టనున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గుజ్జర్లపూడి స్టాన్లీ, చింతపల్లి అజయ్ పాల్గొన్నారు. 31వ వార్డులో కౌన్సిలర్ తురకా దుర్గామేరి గ్రేస్ ఆధ్వర్యంలో కూడా ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమెతోపాటు టీడీపీ నేతలున్నారు. 6వ వార్డు మాజీ కౌన్సిలర్ తోట అంబికా ఆధ్వర్యంలో ఆ వార్డులో కూడా ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాత పెన్షన్ హామీని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి

సత్తెనపల్లి, జనవరి 31 : పాత పెన్షన్ పునరుద్ధరణ హామీని గుర్తించి తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు బుధవారం సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను కలసి వినతి పత్రం అందించారు. ఎనిమిది సంవత్సరాలుగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు, పాత పెన్షన్ సాధన కొరకు పోరాటం చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఈ విధానాన్ని పునరుద్ధరించకపోగా మోస పూరిత మైన జీపీఎస్ విధానం తీసుకువచ్చి ఉద్యోగులను కష్టాల్లోకి నెట్టి వేసిందని తెలిపారు. జనసేన, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగులకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఉబేదుల్లా బేగ్, ప్రధాన కార్యదర్శి పోలూరి పిచ్చయ్య, జిల్లా ప్రధాన సలహా దారుడు శరత్ కుమార్ ఉన్నారు.

జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలి : బొర్రా


సమావేశంలో మాట్లాడుతున్న సమన్వయ కర్త బొర్ర వెంకట అప్పారావు

సత్తెనపల్లి, జనవరి 31 : రాష్ట్ర భవిష్యత్ కోసం జన సైనికులు జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త బొర్రా వెంకట అప్పారావు అన్నారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న అప్పారావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి రాష్ట్రంలో విధ్వంసాలు ప్రారంభమయ్యాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించటంలో, పోలవరం పూర్తి చేయటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు ఉద్యోగా వకాశాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సైకో పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు తోట నరసయ్య, సిరిగిరి పవన్, తాడువాయి లక్ష్మి, కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, రంగిశెట్టి సుమన్, సోమిశెట్టి సుబ్రహ్మణ్యం, చిలకా పూర్ణ, నామాల పుష్పలత తదితర జన సైనికులు పాల్గొన్నారు. పార్టీకి సంబంధించిన వివిధ అంశాల పై సమావేశంలో చర్చించారు.

ఓటర్ల జాబితాను సరి చేయాలి

సత్తెనపల్లి, జనవరి 31 : నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో ఇంకా మరణించిన వారి ఓట్లు ఉన్నాయని, పలు గ్రామాల్లో ఓట్లు జిగ్‌జాగ్‌గా ఉన్నాయని, వాటిని సరిచేయాలని టీడీపీ పట్టణ కార్యదర్శి నూర్ బాషా జానీ బాబు కోరారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజకుమారి అధ్యక్షతన బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఓటర్ల జాబితాపై సమావేశం జరిగింది. జాన్ బాబు మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో ఒకే కుటుంబం ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఉన్నాయని, వాటిని సరి చేయాలని కోరారు. రాజుపాలెం మండలం బలిజేపల్లిలో చనిపోయిన వారి ఓట్లు కూడా ఓటర్ల జాబితాలో ఉన్నాయని, వాటిని కూడా సరి చేయాలని ఆయన రాజకుమారికి వినతిపత్రం అందించారు. తహసీల్దార్లు సురేష్, నగేష్, కాంగ్రెస్ నేత రాధాకృష్ణమూర్తి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

చివరి రెండు నెలలైనా మంచి అనిపించుకోండి

● ఎమ్మెల్యేకు టీడీపీ నాయకుల హితవు

క్రోసూరు, జనవరి 31 : స్థానిక ఎమ్మెల్యే చివరి రెండు నెలల్లోనైనా ప్రజల చేత మంచి అనిపించుకోవాలని క్రోసూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం హితవు పలికారు. వారు విలేకరులతో మాట్లాడుతూ అవినీతి పై మీడియా ద్వారా ప్రజల దృష్టికి తీసుకువెళ్ళే హక్కు కూడా ప్రధాన ప్రతిపక్ష పార్టీకి లేకుండా దౌర్జన్యం చేయటం శోచనీయం అన్నారు. అమరావతి, మాదిపాడులో కృష్ణా నదిపై బ్రిడ్జిలు నిర్మిస్తామన్నారని, డబుల్ రోడ్డు నిర్మాణంలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలని, అంతేగాని విమర్శలను తట్టుకోలేక దాడులకు దిగటం మంచి పద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ జీ.బాల రామకృష్ణంరాజు, టీడీపీ మండల అధ్యక్షులు గుడిపాడు బాషా, టీడీపీ నాయకులు నలజాల కోటేశ్వరరావు, నియోజక వర్గ టీడీపీ బీసీ సెల్ నాయకులు గాదె సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

క్రోసూరులో 144 సెక్షన్

క్రోసూరు, జనవరి 31 : క్రోసూరులో 144 సెక్షన్ అమల్లో ఉన్నట్టు, వారం రోజుల పాటు క్రోసూరులో నిషేదాజ్ఞలు అమలు చేస్తున్నట్టు క్రోసూరు ఎస్‌ఐ నరసింహ తెలిపారు. ఈ మేరకు మైకుల ద్వారా ప్రచారం చేయించారు. ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించటానికి వీల్లేదన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులపైన, గృహాలపైన మంగళవారం జరిగిన దౌర్జన్యం కారణంగా క్రోసూరులో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కారణంగా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు శాంతి భద్రతల పర్యవేక్షణకు 144 సెక్షన్ విధించారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కలెక్టర్, పక్కన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఎం.శ్యామ్‌ప్రసాద్

క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్

నరసరావుపేట కల్చరల్, జనవరి, 31. రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రీడా పోటీలను బుధవారం పట్టణంలోని కోడెల శివప్రసాదరావు స్టేడియంలో పల్నాడు జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జాయింట్ కలెక్టర్, ఆడుదాం ఆంధ్రా నోడల్ అధికారి ఏ శ్యామ్‌ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కెప్టెన్‌లకు అభినందనలు తెలిపారు. క్రీడాకారులంతా ఉత్సాహంగా పాల్గొని విజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధిశాఖ అధికారి సురేష్, డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కాసేపు షటిల్ బాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

ఆడపిల్లలే ఇంటికి భాగ్యలక్ష్మి: కలెక్టర్ శివశంకర్

వినుకొండ టౌన్, జనవరి 31: ఇంటికి ఆడపిల్లలే భాగ్యలక్ష్మి అని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. స్థానిక కారంపూడి రోడ్డులోని బ్రహ్మనాయుడు కన్వెన్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటుచేసిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో పురుషుల జననం కంటే స్త్రీ జనన రేటు తక్కువగా ఉందని, ఇక నుంచి స్త్రీ జననాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వం 4వ విడత పంపిణీచేసిన ఆసరా సాయంతో ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం 100 పడకల ఆసుపత్రి మంజూరు పత్రాలను ప్రభుత్వ వైద్యాధికారి రజాక్‌కు అందజేశారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, కౌన్సిలర్లు షకీల, బ్రహ్మయ్య, పుల్లయ్య, జడ్పీ కో ఆప్షన్ మెంబరు గుండాల స్వెనోమ్ తదితరులు పాల్గొన్నారు.



అరవిందబాబు సమక్షంలో టీడీపీలో చేరిన మునమాక కాలనీ వాసులు

టీడీపీలో చేరిన మునమాక ఎస్సీ కాలనీ వాసులు

రొంపిచర్ల, జనవరి 31: మండలంలోని మునమాక గ్రామానికి చెందిన కాలనీ వాసులు టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు సమక్షంలో బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. తిమోతి, కిరణ్, వినోద్ తదితరులకు అరవింద బాబు పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో తాము ఇబ్బందులను ఎదుర్కొన్నామని ఈ సందర్భంగా టీడీపీలో చేరిన వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుంపటి రవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీవో కాలనీలో బాబు ష్యూరిటీపై ప్రచారం

నరసరావుపేట టౌన్, జనవరి 31 : బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు పర్యటించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ కొండ్రకుంట లక్ష్మి, ఝాన్సీ, కోవూరు బాబు, కొల్లి బ్రహ్మయ్య, వనమా సాంబశివరావు, కొండ్రకుంట కృష్ణారావు, కోట నాగసుధీర్, జాన్సి బాబు, కనుమూరి లక్ష్మి, ఎన్‌జీవో కాలనీ టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

నరసరావుపేట లీగల్, జనవరి 31: స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చి 9న స్థానిక న్యాయస్థాన భవన సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు మండల న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జ్ ఛైర్మన్ గుంటూరు జిల్లా 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి టీవీఎస్ సూర్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రెవెన్యూ కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, బ్యాంక్ కేసులు, కుటుంబ తగాదాలు, ముందస్తు వ్యాజాలు పరిష్కరిస్తారన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

165 రోజులుగా డాక్టర్ కడియాల అన్న క్యాంటీన్ సేవలు

నరసరావుపేట టౌన్, జనవరి 31: టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ ఆధ్వర్యంలో నరసరావుపేట పల్నాడు రోడ్డులో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ బుధవారంతో 165 రోజులు పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, పేదవారికి అన్నం పెట్టాలి అనే దృఢ సంకల్పంతో డాక్టర్ నందమూరి తారక రామారావు పేరు మీద అన్న క్యాంటీన్ కొనసాగిస్తున్నామన్నారు. రోజుకు 500మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.



రిలే నిరాహార దీక్షలలో కూర్చున్న యూటీఎఫ్ నాయకులు కే శ్రీనివాసరెడ్డి, ఎం.మోహనరావు, ఎస్.సుందరరావు, కే అరుణ తదితరులు

పీఎఫ్, ఏపీజీఎల్ఐ రుణాలను విడుదల చేయాలి

● యూటీఎఫ్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట టౌన్, జనవరి 31: పీఎఫ్, ఏపీజీఎల్ఐ లోన్లు తక్షణమే విడుదల చేయాలని యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు కే శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం బకాయిల విడుదల కోసం జనవరి 31నుంచి ఫిబ్రవరి 3 వరకు రిలే నిరాహార దీక్షలకు పిలుపు నిచ్చారు. దీనిలో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట గాంధీ పార్కువద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కే.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ముఖ్యంగా కుటుంబ ఖర్చులకోసం, పిల్లల వివాహాల కోసం లోన్లు దరఖాస్తు చేసుకున్నామని అన్నారు. రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ విజయసారధి యూటీఎఫ్ నాయకులకు దండలు వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా సహాధ్యక్షుడు ఎం.మోహనరావు, జిల్లా కార్యదర్శి తంగెళ్ళ వెంకటేశ్వర్లు, నరసరావుపేట, చిలకలూరిపేట యూటీఎఫ్ ప్రాంతీయ శాఖల బాధ్యులు కే అరుణ, కందా స్నేహలత, అంబటి చెన్నకేశవ, తంగెళ్ల సుధాకర్‌హరిప్రసాద్, బీ చినహనుమానాయక్, ఎస్.సుందరరావు, వై.శ్రీనివాసరావు, పీ యోనా, కే వెంకటేశ్వరరావు, కేవీ నాగయ్య, పీ సత్యానందరావు, డీఎస్‌ఎస్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా స్కౌట్ ఎన్నికలు: హరిజవహర్

నరసరావుపేట టౌన్. జనవరి 31: నిబంధనలకు విరుద్ధంగా స్కౌట్ ఎన్నికల ప్రక్రియను నిర్వహించి సమాజంలో గౌరవం దిగజార్చారని స్కౌట్ లోకల్ ఆర్గనైజర్ కొమ్మాలపాటి హరిజవహర్ అన్నారు. బుధవారం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పల్నాడు జిల్లా భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ నరసరావుపేట రోవర్స్, రేంజర్స్ ఆందోళన చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి హరిజవహర్ మాట్లాడుతూ జనవరి 22న స్కౌట్ భవనంలో ఎన్నికల ముందు రిజిస్ట్రేషన్ ఫీజు కట్టిన వ్యక్తికి నిబంధనలకు వ్యతిరేకంగా ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు. పూర్తి విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన నజీర్, లోకల్ సెక్రటరీ ఎం క్రిష్ణయ్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎల్ ట్రైనర్ అబ్బూరి శ్రీనివాసరావు, పీ కుమార్, టీ శ్రీనివాసరావు, బీ వెంకటలక్ష్మి, జె విజయలక్ష్మి, పీ స్వరాజ్యలక్ష్మి, ఎం శాంతి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈఆర్వో సమీక్ష

ఓటర్ల జాబితాలో లోపాలపై పలువురి ఫిర్యాదు



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన ఈఆర్‌వో వసంత బాబు

చిలకలూరిపేట, జనవరి 31: తుది ఓటర్ల జాబితాలో ఉన్న పలు లోపాలను తక్షణం సరిదిద్దాలని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు బుధవారం ఈఆర్‌వో జీ వసంత బాబుకు విజ్ఞప్తి చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితాలో ఉన్న ఉన్న పలు లోపాలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యంగా చనిపోయిన వారి ఓట్లను జాబితా నుంచి తొలగించలేదని తెలిపారు. పట్టణంలోని 134 పోలింగ్ కేంద్రం (భావన రుషినగర్) జాబితాలో 54, 143 కేంద్రం (పండరీపురం) జాబితాలో 41 ఓట్లు తొలగించలేదని వారు వివరించారు. కాగా 2005 ప్రాంతంలో మునిసిపల్ కమిషనర్‌గా వ్యవహరించి బదిలీ అయిన పీవీ రామలింగేశ్వరరావు 2011 ప్రాంతంలో కమిషనర్‌గా ఉన్న ఏసుదాసు ఇక్కడి నుంచి బదిలీ అయి చాలా కాలమైనా వారి ఓట్లు ఇంకా తొలగించలేదని ఆరోపించారు. వివిధ పోలింగ్ కేంద్రాల్లో ఫారం-6 ద్వారా ఓటు కోసం ఒకటి కంటే ఎక్కువసార్లు, ఒకే డోర్ నెంబరులో ఒకటి కంటే ఎక్కువ సార్లు దరఖాస్తు చేసుకున్న వారికి అన్నిసార్లు ఓట్లు లభించాయని వివరించారు. అటువంటివి 61 మందిని తొలుత గుర్తించినట్లు వారు వివరించారు. ఇక డబుల్ ఎంట్రీలు వందల సంఖ్యలో ఉన్నాయని పేర్కొన్నారు. ఎండ్రపల్లి అవినాష్ అనే వ్యక్తికి 186 పోలింగ్ కేంద్రంలో 1025, 1027, 188 పోలింగ్ స్టేషన్‌లలో 1041 సీరియల్ నెంబర్లలో మూడు చోట్ల ఓట్లు లభించాయని పేర్కొన్నారు. 186 పోలింగ్ కేంద్రంలోనే నాగ ప్రీతి వర్షన్ తల్లం అనే వ్యక్తికి 1024, 1026 సీరియల్ నెంబరుతో రెండుసార్లు ఓటు లభించిందని పేర్కొన్నారు. వందల సంఖ్యలో ఉన్న మృతుల ఓట్లు తొలగించకపోవటం లోపంగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈఆర్‌వో వసంతబాబు బీఎల్‌వోలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా పార్టీల ప్రతినిధులు తెలిపిన వివరాలపై విచారణ జరపాలని కోరారు. తక్షణం విచారణ జరిపి తప్పులను సరిదిద్దాలని ఆదేశించారు. లోపం జరిగితే బీఎల్‌వోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో తహసీల్దార్లు సుజాత, నాగమల్లేశ్వరరావు, కమిషనర్ గోవిందరావు, టీడీపీకి చెందిన ఎం మల్లిబాబు, జార్, వైసీపీకి చెందిన జీ శ్రీనివాసరావు, నవతరం పార్టీ తరుపున రావు సుబ్రహ్మణ్యం, జనసేన తరుపున షేక్ సుభానీ, ఇతర పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి వాసులకు వినుకొండలో ఓట్లు

● తప్పుల తడకలుగానే ఓటరు జాబితాలు

వినుకొండ టౌన్, జనవరి 31: ఓటరు జాబితాలు తప్పుల తడకలుగానే దర్శనమిస్తున్నాయి. వాటికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒకే కుటుంబంలో ఒక వ్యక్తి ఇంటి పేరు, పేరులోని అక్షరదోషాలతో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు కలిగి ఉన్నాడు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో నివాసం ఉంటున్న కొందరు వ్యక్తులకు వినుకొండలో ఓట్లు ఉన్నాయి. వాటి వివరాలు పరిశీలిస్తే 34వ బూత్‌లోని సీరియల్ నెంబరు 839లో షేక్ హంసేన్‌బీ సత్తెనపల్లిలో షేక్ సైదా పేరుతో 144వ బూత్‌లో సీ.నెం.112లో ఓటు ఉంది. వేముల అనిల్‌కుమార్ బూత్ నంబరు 207లో సీ.నెం.1078, సత్తెనపల్లిలో 208వ బూత్‌లో సీ.నెం. 261 ఓటు, ముండ్రు శ్రీనివాసరావు వినుకొండలో 56వ బూత్‌లో 330 సీ.నెం., సత్తెనపల్లిలో 88వ బూత్‌లో సీ.నెం.500, కొండవర్తిని సుధారాణి వినుకొండలో 64వ బూత్‌లో సీ.నెం. 58, సత్తెనపల్లిలో 221వ బూత్‌లో సీ.నెం.85తో రెండు ఓట్లు, షేక్ సుభాని వినుకొండలో 66వ బూత్‌లో సీ.నెం.765, సత్తెనపల్లిలో 52వ బూత్‌లో సీ.నెం.604, షేక్ సుభాని వినుకొండలో 78వ బూత్‌లో సీ.నెం.582, సత్తెనపల్లిలో షేక్ మస్తాన్‌వలి పేరుతో 143వ బూత్‌లో సీ.నెం.253, షేక్ మాబున్‌భాని వినుకొండలో 103వ బూత్‌లో సీ.నెం. 724, సత్తెనపల్లిలో 112వ బూత్‌లో సీ.నెం.625, షేక్ జానీబేగం వినుకొండలో 103వ బూత్‌లో సీ.నెం. 1154, సత్తెనపల్లిలో 74వ బూత్‌లో సీ.నెం.413, బత్తుల లక్ష్మమ్మ వినుకొండలో 106వ బూత్‌లో సీ.నెం. 413, సత్తెనపల్లిలో 126వ బూత్‌లో సీ.నెం.620, షేక్ మస్తాన్‌వలి వినుకొండలో 108వ బూత్‌లో సీ.నెం. 117, సత్తెనపల్లిలో 224వ బూత్‌లో సీ.నెం.81, షేక్ జానీబాషా వినుకొండలో 111వ బూత్‌లో సీ.నెం. 382, సత్తెనపల్లిలో 89వ బూత్‌లో సీ.నెం.1008, బత్తుల శ్రీనివాసరావు వినుకొండలో 123వ బూత్‌లో సీ.నెం.908, సత్తెనపల్లిలో 147వ బూత్‌లో సీ.నెం.92, దారా మరియమ్మ వినుకొండలో 140వ బూత్‌లో సీ.నెం. 944, సత్తెనపల్లిలో 42వ బూత్‌లో సీ.నెం.123, మాలపాటి శ్రీనివాసరెడ్డి వినుకొండలో 143వ బూత్‌లో సీ.నెం.106, సత్తెనపల్లిలో 136వ బూత్‌లో సీ.నెం.433, వేముల వెంకటేశ్వర్లు వినుకొండలో 160వ బూత్‌లో సీ.నెం. 480, సత్తెనపల్లిలో 19వ బూత్‌లో సీ.నెం.65తో ఇలా మొత్తం 30కి పైగా డబుల్ ఓట్లు కలిగి ఉండటం గమనార్హం. ఇదే తరహాలో ప్రతి బూత్‌లో గతంలో జరిగిన ఎన్నికల్లో కొత్త ఓట్లు రికార్డుల్లో నమోదై ఉన్నాయి. వీటన్నింటిని పరిశీలించి అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని పలు పార్టీల నాయకులు కోరుతున్నారు.

గోనుగుంట్లవారిపాలెం బీఎల్వో రాజేష్ సస్పెన్షన్

వినుకొండ టౌన్, జనవరి 31: మండలంలోని గోనుగుంట్లవారిపాలెం బీఎల్‌వో ఎ.రాజేష్‌ను ఎన్నికల అధికారి సస్పెండ్ చేసినట్లు ఎన్నికల డీటీ తులసి బుధవారం తెలిపారు. 228వ బూత్‌లో ఫారం-7 దరఖాస్తుల్లో, ఓట్ల, మార్పుల్లో జరిగిన అవకతవకలపై ఆయనను సస్పెండ్ చేసినట్లు డీటీ తెలిపారు.

ఉద్యోగ విరమణ చేసిన ఏఎస్పీకి ఘన సన్మానం

నరసరావుపేట లీగల్, జనవరి 31: పల్నాడు జిల్లా క్రైమ్ అదనపు ఏఎస్పీగా సేవలు అందిస్తూ బుధవారం ఉద్యోగ విరమణ చేసిన ఎస్‌కే చంద్రశేఖర్‌ను పల్నాడు జిల్లా పోలీసులు ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. 1989లో ఎస్‌ఐగా ఎంపికై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు చోట్ల చంద్రశేఖర్ సేవలందించారు. 2003లో సీఐగా, 2011లో డీఎస్పీగా పదోన్నతి పొంది వివిధ ప్రాంతాల్లో సేవలు అందించారు. 2023లో అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది పల్నాడు జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ వై రవి శంకర్‌రెడ్డి పదవీ విరమణ పొందిన చంద్రశేఖర్‌ను, ఆయన సతీమణి అన్నపూర్ణేశ్వరిని, తల్లి మంగమ్మను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ డీ రామచంద్రరాజు, డీఎస్పీలు కేవీ మహేష్, పల్లపు రాజు, ఆదినారాయణ, ట్రైనీ డీఎస్పీ జగదీష్, సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎన్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

నరసరావుపేట టౌన్, జనవరి 31: ఎంఎన్‌సీ కంపెనీ వైజాగ్ టాగూర్ లేబరేటరీస్ బుధవారం ఎస్ఎస్ఎన్ కళాశాలలో యూజీ, పీజీ కెమిస్ట్రీ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. వివిధ కళాశాలల నుంచి వందమంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 21 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైయారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిలో 11 మంది ఎస్ఎస్ఎన్ విద్యార్థులు ఉన్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ సోము మల్లయ్య తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఏడాదికి రూ.2.50 లక్షల వార్షిక వేతనం ఉంటుందని చెప్పారు.

ఎంపీడీవో సీతారామయ్య సేవలు అభినందనీయం

శావల్యాపురం, జనవరి 31: శావల్యాపురం ఎంపీడీవోగా పేరుమీన సీతారామయ్య 16నెలల పాటు మండలాభివృద్ధికి ఆయన అందించిన సేవలు అభినందనీయమని ఈవోపీఆర్డీ సుగుణ అన్నారు. ప్రకాశం జిల్లా కురిచేడు మండలానికి బదిలీపై వెళుతున్న ఎంపీడీవో సీతారామయ్యను స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది బుధవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీవో రామారావు, పంచాయతీ కార్యదర్శులు చింతా శ్రీనివాసరావు, దారివేముల రవీంద్ర, కోమటినేని అశోక్‌చౌదరి, ముండ్రు మనోహర్, టీఏ బేబీరోజ, సీవో గుప్త తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కేసులో మహిళ అరెస్టు

నరసరావుపేట లీగల్, జనవరి 31: అక్రమ మద్యం కేసులో నకరికల్లుకు చెందిన వగ్గ జ్ఞానసుందరిని బుధవారం సాయంత్రం అరెస్టు చేసినట్టు నరసరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార తెలిపారు. నిందితురాలి వద్ద నుంచి పది అక్రమ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని ఆమె తెలిపారు.

బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి పది కుటుంబాలు చేరిక

ఈపూరు, జనవరి 31: యువతకు సరైన ఉద్యోగావకాశాలు కల్పించాలన్నా, వారికి బంగారు భవిష్యత్తు ఏర్పడాలన్నా అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోయపాటి రామాంజనేయులు అన్నారు. ఈపూరు మండలానికి చెందిన బీజేపీ మండలాధ్యక్షుడు హరిబాబు, అంగలూరుకు చెందిన 10కుటుంబాలు బీజేపీ నుంచి బుధవారం కాంగ్రెస్‌లోకి చేరాయి. పార్టీలో చేరినవారికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అలెగ్జాండర్, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

3న అసిస్ట్‌లో మెగా జాబ్ మేళా

చిలకలూరిపేట, జనవరి 31: స్థానిక సేవా సంస్థ అసిస్ట్ సంస్థ ఆవరణలో ఫిబ్రవరి 3వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు సంస్థ నిర్వాహకులు బుధవారం తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, పెద్ద సంఖ్యలో ఉద్యోగాలకు అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9182634233, 9182261708, 08647-254934 నెంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

ముగిసిన ఆదిశైవ అర్చక సంఘం రాష్ట్రస్థాయి సమావేశం

నరసరావుపేట రూరల్, జనవరి 31: రాష్ట్రంలో అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆదిశైవ అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రాంబాబు తెలిపారు. నరసరావుపేట మండలం కోటప్పకొండలో బుధవారం ఆదిశైవ అర్చక సంఘం రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి అర్చకులు భారీగా పాల్గొన్నారు. సమాజశ్రేయస్సు కోరుకునే అర్చకుల న్యాయమైన కోర్కెలను వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు.

పారా చౌదరిపై పోలీసుల దౌర్జన్యం దారుణం

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల

నరసరావుపేట టౌన్, జనవరి 31: నరసరావుపేటలో నివాసం ఉంటున్న శావల్యాపురం మండలం వేల్పూరుకు చెందిన పారా చౌదరిపై దౌర్జన్యంచేసి బలవంతంగా అరెస్టు చేయబోవడం దారుణమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లాకి తొత్తులుగా మారి ఇష్టానుసారంగా అరెస్టులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. 60 రోజులు ఉండే ఎమ్మెల్యే కోసం పోలీసులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే రాబోయే రోజులలో తగినమూల్యం చెల్లించుకోవాల్సివస్తుందన్నారు. ఎమ్మెల్యే బొల్లా సొంత గ్రామం వేల్పూరులో వైసీపీ నాయకులు, తెలుగుదేశం పార్టీలో చేరారని, దానిని జీర్ణించుకోలేని బొల్లా పోలీసులను ఉపయోగించుకొని టీడీపీ నాయకులను ఏదో చేద్దామనుకుంటున్నారని అన్నారు. నిబంధనలు అతిక్రమించి, అక్రమ కేసులు పెట్టి టీడీపీ నాయకులను అణచివేయాలని చూసిన పోలీసులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

సోమేపల్లి సాంబయ్యకు ఘన నివాళి



సోమేపల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మర్రి రాజశేఖర్ తదితరులు

చిలకలూరిపేట, జనవరి 31: చిలకలూరిపేట దివంగత మాజీ ఎమ్మెల్యే సోమేపల్లి సాంబయ్య 24వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో భాస్కర్ థియేటర్ సెంటర్‌లో, తాతపూడిలో ఉన్న సోమేపల్లి సాంబయ్య విగ్రహాలకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, మల్లెల రాజేష్ నాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా సోమేపల్లి చిలకలూరిపేట ప్రాంతంలో ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బేతంచర్ల రామకోటేశ్వరరావు, ఎం రాధాకృష్ణ తదితరులు సోమేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పలువురు కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సోమేపల్లికి నివాళులర్పించారు. కాగా పఠాన్ యూసఫ్ తదితరులు కూడా సోమేపల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీలో ఇళ్లకు స్టాంప్ డ్యూటీ మినహాయింపు

నరసరావుపేట, జనవరి 31: పులిచింతల ప్రాజెక్టు పరిధిలో 5,376 నిర్వాసిత కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా ఇస్తున్న ఇళ్ల పట్టాలు, ఇళ్లకు సంబంధించిన రూ.52 కోట్ల స్టాంప్ డ్యూటీ, రూ.8 కోట్ల రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీలను మినహాయిస్తూ రాష్ట్ర మంత్రి మండలి తీర్మానం చేసింది. అలాగే నరసరావుపేటలో జామియా మసీదు షాపింగ్ కాంప్లెక్స్ సంబంధించిన సుమారు రూ.50 లక్షల ఆస్తిపన్ను మినహాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

నరసరావుపేట లీగల్, జనవరి 31: స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని సాయినగర్‌లో లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయాధికారి ప్రవలిక వీధి బాలల సంరక్షణపై, వారి సంక్షేమంపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో రాజేశ్వరి, చేగు వెంకటేశ్వరరావు, కాకుమాను శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

నరసరావుపేట రూరల్, జనవరి 31: జొన్నలగడ్డలోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఏడుగురు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా వైపీ నారాయణ తెలిపారు. ప్రాంగణ ఎంపికల్లో వివిధ బ్రాంచిల నుంచి 242మంది విద్యార్థులు పాల్గొనగా తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఏడుగురు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వార్షిక వేతనం రూ.4,00,000/- అందుకోనున్నారని తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

వినుకొండ, జనవరి 31: రక్తదానం చేయండి, సాటి మానవుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఆర్ఆర్‌సీ సంయుక్తంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నరసరావుపేట వారి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాలలోని సుమారు 150మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తవర్గీకరణ పరీక్షలు చేయించుకోగా 31మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతివ్యక్తి ఆరు నెలలకొకసారి రక్తదానం చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని అన్నారు. కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు బెల్లంకొండ ప్రసాద్, కిషోర్, జి.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

వైసీపీ ఒంటెద్దు పోకడవల్లే టీడీపీలోకి భారీ వలసలు

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 31: రాష్ట్రంలో అధికార వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలు ఒంటెద్దు పోకడలతో విసుగుచెంది తెలుగుదేశం పార్టీలోకి భారీ స్థాయిలో వలసలు పోటెత్తుతున్నాయని, మాజీమంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన గేట్లు పూర్తిగా తెరిస్తే వైసీపీ మొత్తం రోజుల వ్యవధిలో ఖాళీ అవ్వటం ఖాయమని ప్రత్తిపాటి ఉద్ఘాటించారు. వైసీపీ జెండా, జగన్ బొమ్మ పెట్టుకొని ప్రజల ముందుకు వెళ్ళటానికి ఎవ్వరికీ కనీసం ముఖం చెల్లటం లేదని ఆయన ఎద్దేవా చేశారు. పట్టణంలోని 37వ వార్డుకు చెందిన మహిళలు, యువకులు బుధవారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ప్రత్తిపాటి తన క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. రాబోయే తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తామని ప్రత్తిపాటి వెల్లడించారు.

ప్రజల పక్షానే తెలుగుదేశం పార్టీ: ప్రత్తిపాటి

చిలకలూరిపేట అర్బన్, జనవరి 31: తెలుగుదేశం పార్టీది ప్రతిక్షణం, ప్రతి అడుగు ప్రజల పక్షానే ఉంటుందని మాజీమంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పార్టీ ప్రారంభం నుంచి అదే స్ఫూర్తితో కొనసాగుతున్న బాధ్యతను వైసీపీ పాలన మరింత రెట్టింపు చేసిందన్నారు. మోసపూరిత విధ్వంసకర శక్తులకు అధికారం అందితే ఎలా ఉంటుందో వైసీపీ చూపిస్తుందన్నారు. ఈ క్రమంలోనే వైసీపీ అరాచక పాలనపై పోరాడుతూ టీడీపీకి సంబంధించిన సమాచారాన్ని రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేందుకు మన టీడీపీ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మన టీడీపీ యాప్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ లక్షకు పైగా పాయింట్లు సాధించిన పార్టీ కార్యకర్తలకు అధిష్ఠానం పంపించిన సైకిల్ సింబల్ మెమెంటోలను బుధవారం ప్రత్తిపాటి పంపిణీ చేశారు. స్థానిక నాయకులు తన్నీరు పుల్లారావు, కువైట్ కరిముల్లా, పిల్లి మోహన్‌లకు ఈ మెమెంటోలను ప్రత్తిపాటి బహూకరించారు.



ఆరోగ్యశ్రీ వివరాలను రోగిని అడిగి తెలుసుకుంటున్న డాక్టర్ చంద్రశేఖర్

ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ పరిశీలన

వినుకొండ, జనవరి 31: స్థానిక ప్రభుత్వ వైద్యశాలను ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా ఆపరేషన్‌లు చేయించుకున్న రోగులను పరామర్శించి చికిత్సలు, భోజన వసతి, ఉచిత ఆపరేషన్‌లు తదితర అంశాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో రోగులకు అందిస్తున్న మెరుగైన సేవలపై ప్రభుత్వాసుపత్రి డాక్టర్ రజాక్‌ను ఆయన అభినందించారు. ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో ఆరోగ్యమిత్ర మాచర్ల బుజ్జి, టీమ్‌లీడర్ అప్పారావు, ప్రశాంతి, చిరంజీవి, స్టాఫ్‌నర్సు లక్ష్మి, సాగర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థికసాయం



వీరాంజనేయులుకు ఆర్థికసాయం అందజేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు సాయిబాబు

కారుచోల (యడ్లపాడు), జనవరి 31: యడ్లపాడు మండలం కారుచోల గ్రామానికి చెందిన జలజం వీరాంజనేయులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్తిపాటి ఫౌండేషన్ తరపున రూ.10వేల ఆర్థికసాయాన్ని ప్రకటించారు. మంగళవారం రాత్రి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు ద్వారా వీరాంజనేయులుకు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆయన వెంట మండల పార్టీ కార్యదర్శి కాకుమాను చంటి, టీడీపీ నాయకులు పోపూరి వెంకయ్య, వెంకటకోటయ్య, గౌస్, మునాఫ్, శ్రీనివాసరెడ్డి, పోపూరి రత్తయ్య తదితరులు ఉన్నారు.



సాయం అందజేస్తున్న టీడీపీ నాయకులు

● చిలకలూరిపేట అర్బన్: పట్టణంలోని 33వ వార్డు సంజీవ నగర్‌కు చెందిన పిడుగు సుజాత ఇటీవల మరణించిన కారణంగా వారి కుటుంబ సభ్యులకు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రగాఢ సానుభూతిని తెలిపి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబానికి బుధవారం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మూకిరి వీరాంజనేయులు, మూకిరి సతీష్‌బాబు, తులశమ్మ, కందుల సుబ్బయ్య, చెల్లి విజయ, మూకిరి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



దేవాలయ నిర్మాణంను పరిశీలించేందుకు వచ్చిన దేవదాయ శాఖ అధికారులు

దేవాలయ నిర్మాణ పనుల పరిశీలన

వినుకొండ, జనవరి 31: కొండపై పునఃనిర్మిస్తున్న గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ అధికారి పరమేశ్వరప్ప, స్టేట్ స్థాపతి మోహన్‌లు బుధవారం పరిశీలించారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణ అభివృద్ధి సేవా సంఘం సభ్యులను దేవాలయ నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. రామలింగేశ్వరస్వామి దేవస్థానం దేశంలోనే భూమధ్యరేఖకు 90డిగ్రీల కోణంలో ఉండటం చాలా విశిష్ఠమని అన్నారు. కార్యక్రమంలో ఈవో కొల్లి హనుమంతరావు, శివ, మోహన్, గంధం బాలిరెడ్డి, పులిపాటి రామారావు, ములకా రామతులసిరెడ్డి, జాజుల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

బాల్‌బాడ్మింటన్ జట్టుకు ధనలక్ష్మి కళాశాల విద్యార్థుల ఎంపిక



వి అఖిల, కే స్వాతి

ఈపూరు, జనవరి 31: మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థులు అంతర కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చుండు వెంకట్రావు తెలిపారు. కళాశాలకు చెందిన వీ అఖిల, కే స్వాతి లు ఆల్ ఇండియా అంతర విశ్వవిద్యాలయాల పోటీలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు అభినందించారు.